నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 2, సెప్టెంబర్ 2023 16 పేజీలు



# ప్రణాళికబద్ధంగా ఎన్నికల ప్రచారం





- అధికార పార్టీ, అధికారుల ఆగడాలు చాలించండి
- హుజూర్‌నగర్‌నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తా
- సాగర్ నీరు విడుదల చేయకపోతే ఆందోళన

9లో...

# మొఖం చాటేసిన వానలు

**నడిగూడెం, ప్రభాతవార్త :** ఒక్కసారిగా వర్షాలు మొఖం చాటేశాయి. నెలరోజులుగా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. జూలై నెలాఖరులో కురిసిన భారీ వర్షాలకు చెరువులు, బావులు, ప్రాజెక్ట్‌లు నిండటంతో రైతులు వానాకాలం వ్యవసాయ పనులు చేపట్టారు. ఆ తర్వాత వర్షాలు కురవకపోవడంతో చిరుపొట్ట దశలో ఉన్న వరిపైర్లు ఎండిపోతున్నాయి. మరో వారం రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే పూర్తి స్థాయిలో వరిపైర్లు ఎండిపోయి వరిపంటపై ఆశలు వదులుకోవాల్సిందేనని రైతులు అంటున్నారు. వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి వరిసాగు చేయగా వర్షాలు లేకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఏర్పడింది. వ్యవసాయ బావులు, బోర్లు, చెరువుల కింద వరిసాగు చేశారు. ఆ తర్వాత వర్షాలు ఊహించని విధంగా ఆగిపోవడంతో రైతులకు పాలుపోని పరిస్తితి నెలకొంది, వెదజల్లే పద్దతిలో వరినాట్లు వేసిన రైతాంగం పరిస్తితి అగమ్యగోచరంగా తయారైంది. 2లో...




- తగ్గిన భూగర్భ నీటిమట్టం
- ఎండుతున్న చిరుపొట్టదశలో ఉన్న వరిపైర్లు
- బోర్లు, బావుల నిర్మాణం చేపడుతున్న రైతులు
- సాగర్ నీరు విడుదలకు రైతుల డిమాండ్

# కొత్త రేషన్ కార్డుల్లేవ్..!



- పాతకార్డుల్లో మార్పుల్లేవ్...!!
- కొత్త కోడళ్లకు దక్కని రేషన్
- అర్హులైన లబ్దిదారులకు తప్పని ఇక్కట్లు
- జిల్లాలో సుమారు 11వేలకుపైగా దరఖాస్తులు

**నల్లగొండటౌన్ ప్రభాతవార్త :** అంగట్లో అన్ని ఉన్నా.. అల్లుడి నోట్లో శని అన్నట్లుగా తయారైంది జిల్లాలో రేషన్ కార్డుల వ్యవహారం. రేషన్ కార్డులలో మార్పులు, చేర్పులకు ప్రభుత్వం అవకాశం ఇవ్వకపోవడంతో జిల్లాలో రేషన్ బియ్యం రాక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఏళ్లు గడుస్తున్నా రేషన్ కార్డులలో ఇతర కుటుంబ సభ్యుల పేర్లను చేర్చకపోవడంతో తిప్పలు ఎదురవుతున్నాయి. 2లో...

## హత్య కేసులో 5గురు నిందితులకు
# జీవిత ఖైదు


2లో...

పులీందర్‌రెడ్డి ( ఫైల్ ఫోటో )

**మునగాల, ప్రభాతవార్త :** సూర్యపేట జిల్లా మునగాల మండలపరిధిలోని నర్సింహులగూడెం గ్రామంలో హత్యకు గురైన జూలకంటి పులీందర్‌రెడ్డి హత్య చేసిన నిందితులకు సూర్యపేట జిల్లా ప్రధాన నాయమూర్తి జి.రాజగోపాల్ శిక్ష విధించారు. నర్సింహులగూడెం గ్రామానికి చెందిన పులీందర్‌రెడ్డి 2014 జనవరి 30న కాసింఖాన్ హంతకముఠా కోదాడ సమీపంలో అతి దారుణంగా హత్య చేశారు. పులీందర్‌రెడ్డి సిసి రోడ్ల పనుల నిధుల మంజూరు కోసం పిఆర్‌ఏఈని కలిసే ందుకు బైక్‌పై కోదాడ వెళుతున్నాడు.

# ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి


16లో...

# ఫారెస్ట్ బీట్ అధికారిపై దాడి


16లో...

# కొత్త రేషన్ కార్డుల్లేవ్..!

మొదటి పేజీ తరువాయి

ఒకవైపు కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడం, మరోవైపు పాత రేషన్ కార్డులలో చేర్పులు, మార్పులు చేయకపోవడంతో అర్హులైన లబ్దిదారులు నిరాశకు గురవుతున్నారు.

**జిల్లావ్యాప్తంగా ఉన్న ఆహార భద్రతా కార్డులు...**

నల్లగొండ జిల్లాలోని పలు గ్రామాలలో ఏర్పాటు చేసిన 991 రేషన్ దుకాణాల ద్వారా ప్రతి నెల పేదలకు ఉచిత బియ్యం, రేషన్ బియ్యం పంపిణీ జరుగుతుంది. జిల్లాలో మొత్తం 4లక్షల 64వేల రేషన్ కార్డులుండగా ఇందులో 32వేలు అంత్యోదయ కార్డులున్నాయి. ప్రతినెల సుమారు 7,200 టన్నులు రేషన్ బియా య్యన్ని పౌరసరఫరా శాఖ ద్వారా పంపిణీ చేస్తున్నారు.

**కొత్త కోడళ్లకు దక్కని రేషన్..**

రేషన్ కార్డులో (ఆహారభద్రతాకార్డు) పేర్లను సులభంగా తొలగిస్తున్నా. ..అదేస్థాయిలో పేర్ల చేర్పును చేపట్టకపోవడంతో పుట్టింటి నుంచి మెట్టింటికి వెళ్లిన కొత్త కోడళ్లకు రేషన్ కోటా దక్కని పరిస్తితి ఎదురవుతుంది. వివాహమై ఇంటిపేరు మారిన రేషన్ కార్డులో మాత్రం పేరు నమోదు కావడ ం లేదు. జిల్లాలో వేల మంది కొత్త కోడళ్ల పేర్ల నమోదుకు దరఖాస్తు చేసుకున్నా అధికారులు సరైన సమాచారం ఇవ్వలేని పరిస్థితి ఈ విషయమై మూడేళ్లుగా దరఖాస్తులు పేరుకుపోయాయని తెలుస్తోంది. పేర్ల తొలగింపు ప్రక్రియ మాత్రం నిరంతరం కొనసాగుతుంది. పేరు నమోదుకు ఆన్‌లైన్‌లో ఆప్షన్‌ను ప్రభుత్వం లాక్ చేయడంతో సమస్య ఏర ్పడుతుంది.

**పేరుకుపోయిన దరఖాస్తులు ...**

పెళ్లికాగానే కార్డుల నుంచి పేర్లు తొలగుతాయని కొందరు యువతులు స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకుంటున్నారు. వారి పేరుతో ఉన్న యూనిట్‌ను అధికారులు తొలగిస్తున్నారు. అత్తారింటి కార్డులో పేరు చేర్చే ఆప్షన్ లేకపోవడంతో కొందరు తొలగింపును అంగీకరించడం లేదు. సదరు కార్డులు అలాగే కొనసాగుతుండగా పలు గ్రామాలలో పేర్లు తొలగించాలని తహసిల్దార్లకు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ మేరకు విచారణ చేసి తొలగిస్తున్నారు. మూడేళ్ల వ్యవధిలో రేషన్ కార్డులో ఒక్క పేరు కూడా చేర్చలేదని అధికారులు అంటున్నారు. మూడేళ్లలో పేరు నమోదుకు నిరీక్షిస్తున్న వారి సంఖ్య సుమారు 20వేల పైచిలుకు ఉన్నట్లు తెలుస్తుంది. కొత్తగా పెళ్లి, వేరు కాపురం ఉంటున్న వారు కొత్త కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తుల సంఖ్య కూడా భారీగానే ఉంది.

**తొలగింపులు సులువే..**

ఐదేళ్లలో మరణించిన వారి పేర్లు ఇంకా కొనసాగుతుండటంతో యూనిట్ల సంఖ్య అలాగే ఉండటంవలన రేషన్ పక్కదారి పట్టే అవకాశం ఉంటుంది. ఈ విషయాన్ని గ్రహించిన ప్రభుత్వం ఇటీవల ప్రత్యేక డ్రైవ్ చేపట్టింది. కొత్తగా పెళ్లయిన వారు, మృతి చెందిన వారి వివరాలు సేకరించి తొలగిస్తున్నారు. పెళ్లి అయిన వెంటనే పేరు తొలగింపునకు స్థానికంగా మీసేవలో దరఖాస్తు చేసుకోవాలి. సంబంధిత గిరా ్దవర్ విచారణ చేసి తహసిల్దార్ లాగిన్‌కు పంపిస్తారు. పేరు తొలగించినట్లు తహసిల్దార్ జారీ చేసిన ధృవీకరణ పత్రం తీసుకొని డిఎస్‌వో కార్యాలయంలో అందజేయాల్సి ఉంటుంది. విచారణ చేసి పేరు చేరుస్తారు. దీనికి కమీషనరేట్ నుంచి ప్రత్యేక అనుమతి ఇవ్వాల్సి ఉంటుంది. ఇది కూడా అత్తారింటికి ఉన్న కార్డులో మాత్రమే పేరుచేరుతుంది. కొత్తగా పెళ్లయిన జంటకు మాత్రం కార్డు జారీ అయ్యే అవకాశం లేదు. ప్రభుత్వం ఆప ్షన్ ఇస్తే పరిశీలించి నమోదు చేస్తామని సంబంధిత అధికారులు అంటున్నారు.

**ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు నివేదిస్తున్నాం..**

**– వి.వెంకటేశ్వర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారి**

జిల్లాలో రేషన్ కార్డులలో చేర్పులు, మార్పులపై వచ్చిన దరఖాస్తుల వివరాలను ప్రభుత్వానికి ఎప ్పటికపుడే నివేదిస్తునా ్నం. కొత్త రేషన్ కార్డుల వివరాలను పంపుతున్నాము. కొత్త కార్డులను మంజూరు చేయడంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. ఉన్నతాధికారుల నుంచి వచ్చే మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకుంటున్నాం.

# మొఖం చాటేసిన వానలు



వ్యవసాయబావిలో అడుగంటిన నీరు

మొదటి పేజీ తరువాయి

ఎకరానికి రూ.20 నుండి రూ.25లు పెట్టుబడి పెట్టి వరిసాగు చేయగా పొట్టదశలోఉన్న వరిపైర్లు ఎండిపోతున్నాయి. రైతులు తిరిగి అప్పుల ఊబిలో కూరుకుపోయే పరిస్థితి నెలకొంది. గత శతాబ్దకాలంగా ఆగస్ట్ మాసంలో ఎపుడు ఈ రకమైన పరిస్తితులు చవి చూడలేదని రైతులంటున్నారు. శ్రావణమాసంలో ఆశించిన వర్షాలు కురిసి పంటలు పుష్కలంగా పండుతాయని రైతులు అనుకుంటే అందుకు భిన్నంగా పరిస్థితులు ఏర్పడటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తునా ్నరు. చిరుపొట్ట దశలోఉన్న పైర్లను ఎలాకాపాడుకోవాలో అర్థం కావడం లేదు. అప్పటికీ రూ.70వేల వరకు ఖర్చు చేసి వ ్యవసాయ బోర్లు నిర్మిస్తున్నారు. భూగర్భ నీటిమట్టం అడుగంటడంతో బోర్లు వేసి కూడా ప్రయోజనం లేకుండా పోతుంది. బోర్ల నిర్మాణంతోపాటు విద్యుత్ మోటార్లు, పైపులైన్లు ఏర్పాటు చేయడంతో ఒకొ ్కక్క రైతుకు రూ.లక్ష50 వేల వరకు ఖర్చు వస్తుంది, దీంతో పెట్టుబడి పెరుగుతుందే తప్ప ప్రయోజనం కలగడం లేదని రైతులంటున్నారు. వర్షాలు కురిస్తే తప్ప భూగర్భ నీటి మట్టం పెరిగి పంటలు పండనున్నాయి. లేని పక్షంలో ఆశలు వదులుకోవాల్సిఒందేనని రైతులు బోరున విలపిసు ్తన్నారు. సాగర్ ఎడమ కాలువ నీరు వారబందీ పద్ధతిలో విడుదల చేస్తే కొంత మేరకైనా వరిపైర్లు ఎండిపోకుండా కాపాడుకోవచ్చు. ఈ మేరకు వివిధ రాజకీయపక్షాలు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సాగర్‌నీరు విడుదల చేయాలని ఆందోళనలు చేపడుతున్నారు. ప్రభుత్వానికి, అధికారులకు వినతిపత్రాలు అందజేస్తున్నారు. అయినప్పటికీ సాగర్ నీరు విడుదల చేయకపోవడంతో రైతులు కూడా వరిపంటలపై ఆశలు వదుకోవలసి వస్తుంది. రైతులు మాత్రం పంటలు ఎండిపోకుండా ఉండేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తున్నారు. వరుణదేవుడు కరుణించకపోవడంతో మరో వారంరోజులు చూసి పూర్తిస్థాయిలో ఆశలు వదులుకోనున్నారు. కొందరు రైతులు ఈ వానాకాలంలో వరిసాగు చేయలేదు. దుక్కులు దుని ్న వదిలేశారు. నాట్లు వేయాలనుకున్న సమయంలో వర్షాలు మొఖం చాటేయడంతో నష్టపోతామనే ఉద్దేశ్యంతో భూములను బీళ్లుగా ఉంచారు. కొన్ని వ్యవసాయ భూములు ఎండ వేడిమికి నెర్రెలు బారాయి. దీంతో సాగు చేయకుండా వదిలేశారు. ఎరువులు, క్రిమి సంహారక మందులు వాడటంతో పెట్టుబడి పెరిగిందే తప్ప ఫలితం కలగడం లేదు. మెట్టపైర్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. పత్తి పరిస్థితి కూడా అధ్వాన్నంగా తయారైంది. చెరువుల్లో సైతం నీటిమట్టం తగ్గింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సాగర్ ఎడమకాలువ నీరు విడుదల చేసి వరిపైర్లు ఎండిపోకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



నెర్రెలు వారిన భూములు

# హత్య కేసులో 5గురు నిందితులకు జీవిత ఖైదు

మొదటి పేజీ తరువాయి

ఆ క్రమంలోనే ఆయనను హత్య చేసేందుకు కుట్ర పన్నిన ముఠా కోదాడ బైపాస్ సమీపంలో అతికిరాతకంగా నరికి చంపారు. పులీందర్‌రెడ్డి నర్సిఒహులగూడెంలో గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన దానిని జీర్ణించుకోలేక ఈ హత్యకు ఒడిగట్టారు. గత ఏడు సంవత్సరాలుగా ఈ కేసు కోర్టులో విచారణ జరుగుతుంది. ఎట్టకేలకు శుక్రవారం నిందితులకు శిక్ష పడే విధంగా కోర్టు తీర్పు చెప్పింది. అంతకు ముందు సిపిఎం నాయకులు 8 మంది హత్యకు గురయ్యారు. ఆ కేసులు మొత్తం రాజీ కాగా పులీందర్‌రెడ్డి కేసు మాత్రం కోర్టు సంచలన తీర్పు ఇచ్చింది. హత్యచేసిన నేరస్థ లైన షేక్ షబ్బీర్ ఎ 1 నిందితునిగా, కొప్పుల లక్ష్మినారాయణ ఎ 2 నిందితునిగా, షేక్ ఇబ్రహీం ఎ 3గా, మాతంగి శ్రీను ఎ 4గా, ధూళిపాల నరేందర్ ఎ 5గా శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. మరొక ముద్దాయి జలీల్ గతంలో అనారోగ్యంతో మృతి చెందాడు. కోర్టు తీర్పు నేపథ్యంలో గ్రామంలో ప్రశా ంత వాతావరణం నెలకొల్పాలని మృతుని భార్య జూలకంటి విజయలక్ష్మి పోలీసులను కోరారు.

**భారీగా గ్రామంలో పోలీసుల బందోబస్తు ..**

కోర్టు తీర్పు వెలువడటంతో గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీస్ ఉన్నతాధికారులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పలువురు ఎస్ఐలు, సిఐలు, 50 మంది పోలీస్ సిబ ్బంది, 100 మంది స్పెషల్ పార్టీ పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు. 7సంవత్సరాల నిరీక్షణ తర్వాత నిందితులకు కోర్టు కఠిన శిక్ష విధించడంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# ఎన్ని కష్టాలు వచ్చిన ఎర్రజెండా వీడని లక్ష్మమ్మ: చెరుపల్లి సీతారాములు



**పెన్‌పహాడ్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త :** జీవిత యాత్రలో ఎన్ని కష్టాలు వచ్చిన తన భర్త నమ్మిన ఎర్రజెండాను వీడని ఆదర్శ కమ్యూనిస్ట్ ధనియాకుల లక్ష్మమ్మ అని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుకుపల్లి సీతారాములు, రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యులు జూలకటి రంగారెడ్డి అన్నారు. మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన దివంగత సీపీఎం మాజీ డివిజన్ కార్యదర్శి దనియాకుకల గురవయ్య సతీమణి మాజీ సర్పంచ్ దనియాకుల లక్ష్మమ్మ గురువారం ఆనారోగ్యంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందగా శుక్రవారం ఆమె మృత దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి పార్టీ జెండాను కప్పి విప్లవ జోహార్లు తెలిపి అంతిమయాత్రలో పాల్గొని మాట్లాడారు. మహానేత తన భర్త గురవయ్య 1999 సంవత్సరంలో ప్రత్యార్థుల చేతిలో కత్తిపోట్లకు గురై మృతి చెందిన పార్టీని వీడకుండా కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీ తరుపున ఉమ్మడి గ్రామ సర్పంచిగా గెలుపొంది గ్రామ ప్రజలకు సేవలు అందించారని, ఆమె ఆశయ సాధన కోసం కృషి చేయాలని కోరారు. నివాళులు అర్పించిన వారిలో జెడ్‌పీటీసీ మామిడి అనిత అంజయ్య, సర్పంచ్లు ధనియాకుల కోటమ్మ సత్యనారాయణ, మీసాల రమణ దేవయ్య, సీపీఎం నాయకులు మల్లు నాగార్జునరెడ్డి, మల్లు లక్ష్మీ, నెమ్మాది వెంకటేశ్వర్లు, ముల్కలపల్లి రాములు, మట్టిపల్లి సైదులు, రణపంగ కృష్ణ, చిన్నపంగి నర్సయ్య, వీరబోయిన రవి, కోట గోపి, పారేపల్లి శేఖర్‌రావు, యాదగిరిరావు, ఏక లక్ష్మీ, నెమ్మాది లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



**మోతె, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్‌రోడ్ గ్రామానికి చెందిన బత్తిని శ్రీరాములుగౌడ్ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న కోదాడ మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఉత్తమ్ పద్మావతి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు కీసర సంతోష్‌రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముదిరెడ్డి మదుసుదన్‌రెడ్డి, కోదాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గునగంటి నాగరాజు, గ్రామశాఖ అద్యక్షులు బట్టిపల్లి నాగమల్లయ్య, మండల నాయకులు మామిడి వెంకటేశ్వర్లు, పులి ఈదయ్య, యాట సైదులు, కారింగుల లింగమూర్తిగౌడ్, లింగయ్య, బాస్కర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, గణేస్‌గౌడ్, రాకేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడి నియామకం

**తిరుమలగిరి 01 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని తాటిపాముల కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ ఆధ్వరర్యంలో యువజన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా కొండవేని అంజిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గుండెపురి ఎంపిటిసి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జమ్మిలాల్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, తిరుమలగిరి పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సజన్‌కుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రవి, దయాకర్, వంశీ, వార్డు మెంబర్స్ రమేష్, కిష్టయ్య, సైదులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం 11 నుంచి సమ్మె

## సిడిపిఓ కార్యాలయంలో సమ్మెనోటీసు

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త)**

అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 11 నుంచి జరిగే రాష్ట్ర వ్యాప్తంగా జెఎసి ఆధ్వర్యంలో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు నూనె రామ స్వామి పిలుపునిచ్చారు. శుక్రవారం కొండమల్లేపల్లి సిడిపిఓ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చిన తర్వాత మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక అంగన్వాడీ టీచర్ల సమస్యలు మరింత పెరిగిపోయాయని ఆరోపించారు. ఆన్‌లైన్ యాప్‌లతో అంగన్వాడీలు మానసిక ఒత్తిడి గురవుతూ అనారోగ్యాలపాలు అవుతున్నారని తక్షణమే పనిభారం తగ్గించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పెరుగుతున్న ధరలతో పోల్చుకుంటే అంగన్వాడీలకు వచ్చే జీతాలు ఏమాత్రం సరిపోవడం లేదని కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఆయన కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా టిఏ,డిఎలు ఇవ్వడం లేదని ఆరో పించారు. ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులు వెంటనే టీచర్లతో భర్తీ చేయా లని, ఈవెంట్ల డబ్బులు పెంచాలని కోరారు. ఐసిడిఎస్‌తో సంబంధం లేని బిఎల్ఓ డ్యూటీలను తక్షణమే రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని




కోరారు. అంగన్వాడీ సెంటర్ నుంచి పిహెచ్‌సి భోజనం తెచ్చే విధానం రద్దు చేయాలని కోరారు. ప్రభుత్వం తీసుకొచ్చే అన్ని పథకాలు అంగన్వాడీల ద్వారానే అమలు చేపిస్తూ మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలను తక్షణమే ఉద్యోగులుగా గుర్తించాలని, వేతనాలు పెంచాలని లేనియెడల సెప్టెంబర్ 11వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపడతున్నామని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఏఐటియుసి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల శోభ, విజయలక్ష్మీ, మేరీ, పద్మ, మాణిక్యమ్మ, విజయ, సుజాత, వెంకటమ్మ, రజిత, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు నమోదు చేసుకోవాలి : తహసీల్దార్ జయశ్రీ

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 1:**

18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు అయా పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోల వద్ద మీ ఓటును నమోదు చేసుకోవాలని అనుముల తహసీల్దార్ జయశ్రీ శుక్రకారం ఒక ప్రకటనలో కోరారు. ప్రధాన ఎన్నికల అధికారి మరో సారి సెప్టెంబర్ 2, 3వ తేదీల్లో ఓటు నమోదు చేసుకోవడానికి మరో అవకాశం కల్పించారని ఓటు నమోదుకు ఫారం -6, ఓటర్ సవరణకు ఫారం -8 నింపి పోలింగ్ స్టేషన్‌లో బీఎల్‌వోలకు అందించాలన్నారు. అదే విధంగా పోలింగ్ స్టేషన్ పరిధిలో మీ ఓటు ఉందో లేదో చూసుకునే అవకాశం కూడా ఉందని, అక్టోబర్ 1 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు కూడా ఓటు నమోదు చేసుకునే అవకాశం కల్పించారని, పోలింగ్ స్టేషన్ పరిధిలోని వికలాంగులు కూడా తమ పేరు నమోదు చేసుకున్నట్లైతే వారికి ప్రత్యేకంగా వీల్‌చైర్ సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. కావున యువతి, యువకులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి: మార్కెట్ చైర్మన్

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 1:**

గ్రామాల్లో ఏర్పాటు చేసే పశువైద్య శిబిరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని హాలియా మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం వారి అధ్వర్యంలో అనుముల మండలం చింతగూడెం గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా మాట్లాడుతూ ఇట్టి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. అదే విధంగా పశు గణనాభివృద్ధి సంస్థ ద్వారా(ఏఐ) కృత్రిమ గర్భాదారం చేయించినట్లైతే మేలు జతి పుట్టి జాతి అభివృద్ధి చెందు తుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏవోడీ ఎల్‌డీఏ, సర్పంచ్ కూరాకుల లింగమ్మ, మార్కెట్ వైస్ చైర్మన్ ఖదువు



రామలింగయ్య, ఎంపీటీసీ అవుల ఎల్లమ్మ, ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, పశువైద్య సిబ్బంది డాక్టర్ భరత్‌రెడ్డి, డాక్టర్ బాలు, నాగార్జునరెడ్డి, బాలరాజు యాదవ్, మార్కెట్ డైరెక్టర్స్ సురభి రాంబాబు, పగడిమర్రి మరి యమ్మ, ఈగల నర్సింహా, సూపర్‌వైజర్లు అబ్దుల్ ఖలీల్, సిబ్బంది చిట్యాల రాంబాబు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి సీడీపీవో పద్మావతి

**హాలియా, ప్రభాతవార్త, సెప్టెంబర్ 1:**



ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్ధులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. శుక్రవారం ప్రాజెక్టు అనుముల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో, పోషణ అభియాన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుండా రాగిజావలాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమ్మాయిల అభివృద్ధికి అటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, బాల్య వివాహాలు నిర్లక్షరాస్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌వో హైమావతి, కస్తూర్బా గాంధీ పాఠశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# అఖిల పక్షాల ఆధ్వర్యంలో రాస్తారోకో

**చిలుకూరు, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త ;**



సాగర్ ఆయకట్టుకు త్రాగునీరు, సాగునీటిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ సిపిఐ, టిడిపి, కాంగ్రెస్ పార్టీల మరియు అఖిల పక్ష రైతు సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం మండలకేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో కోదాడ హుజూర్‌నగర్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఈ సంద ర్భంగా పలువురు మాట్లాడుతూ సాగర్ నీటిని విడుదల చేయకపోవడం వల్ల భూగర్భ జలాలు అడుగంటి ఆయకట్టు పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పుకుంటున్న రాష్ట్ర ప్రభుత్వం ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి రైతుల పొలాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఒరుగంటి ప్రభాకర్, కొండా సోమయ్య, జనపనేని కృష్ణ, కొల్లు సత్యనారాయణ, సాతులూరి గురవయ్య, సిపిఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, ఎస్‌కె సాయిబెల్లి, మహమూదాబేగం, దొడ్డ వెంకటయ్య, కాంగ్రెస్ శాఖ అధ్యక్షులు ఎస్‌కె సోందుమియా, యడవెల్లి పుల్లారావు, అల్లసాని వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిలుకూరు వాసికి డాక్టరేట్

**చిలుకూరు, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త ;**



మండలకేంద్రానికి చెందిన పల్లపాటి సైదులు డాక్టరేట్ సాధించినట్లు శుక్రవారం విలేకర్లకు తెలిపారు. గణిత శాస్త్రంలో కె.ఆర్.ఆర్ ప్రభుత్వ డిగ్రి కళాశాలలో అర్థశాస్త్ర ఆధ్యాపకునిగా పని చెయడంతో గణిత శాస్త్రంలో డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగిందన్నారు. రాజాస్థాన్లోని ఇతను తన యొక్క పరిశోధనలు డాక్టర్ రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో పలు అంశాలపై తన యొక్క పరిశోధనలు పూర్తి చేసినందుకు గాను సన్‌రెస్ యూనివర్సిటి తరుపున డాక్టరేట్ ప్రధానం చేయడం జరిగింది. కె.ఆర్.కె.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం నాగు, ఎవోపి మాదవి, ఎస్ రామారావు, ఎస్ వెంకటేశ్వర్లు అధ్యాపకులు అభినందించారు.

# అంగన్వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

## ...పున్న సరిత

**చింతపల్లి,1సెప్టెంబర్,(ప్రభాతవార్త :**



అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 11నుండి జెఎసి ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా జరిగే సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా కమిటి సభ్యురాలు పున్న సరిత పిలుపునిచ్చారు. శుక్రవారం చింతపల్లి సిడిపిఓ కార్యాలయంలో ఆమె సమ్మెనోటీస్ అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక అంగన్వాడీ సమస్యలు మరింత పెరిగాయని ఆరోపించారు. ఆన్‌లైన్ యాప్‌లతో అంగన్వాడీలు మానసికంగా ఒత్తిడికి గురవుతూ అనారోగ్యాలపాలు అవుతున్నారని , తక్షణమే పనిభారం తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న టిఏ,డిఏలు ఇవ్వాలని అన్నారు. ఖాళీగా ఉన్న సూపర్వైజర్ పోస్టులను వెంటనే టీచర్లతో భర్తీ చేయాలని, ఈవెంట్ల డబ్బులు పెంచాలని కోరారు. అంగన్వాడి సెంటర్‌నుండి పిహెచ్‌సికి భోజనం తెచ్చే విధానం రద్దుచేయాలని కోరారు.ప్రభుత్వం తీసుకువచ్చా అన్ని పథకాలు అంగన్వాడీ ద్వారానే చేయిస్తూ మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. లేని ఎడల ఈ నెల 11వ తేదీనుండి రాష్ట్ర వ్యాప్త నిరవధిక సమ్మె చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు నాయకులు అంజలి, రమణ, వీణ,వెంకటమ్మ, పద్మ,ప్రమీల, వసీమ,పాల్గొన్నారు.

# సాయి సన్నిధిలో లక్ష గాజులపూజ

**చింతపల్లి,1సెప్టెంబర్,(ప్రభాతవార్త :**




చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధిలో ప్రతి ఏటా శ్రావణ మాసం మూడవ శుక్రవారం అమ్మవారికి నిర్వహించే లక్ష గాజులపూజ కార్యక్రమాన్ని ఆలయ కమిటి చైర్మన్ మంచికంటి ధనుంజయ ఆధ్వర్యంలో శుక్రవారం వేదపండితులచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. దుర్గమ్మ, శ్రీమహాలక్ష్మి, సరస్వతి అమ్మవార్లకు లలిత సహస్రనామ కుంకుమా భిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.లక్ష గాజులపూజ కార్యక్రమానికి భక్తులు తండోపతండాలుగా తరలివచ్చిన అమ్మవారి కృపకు పాత్రుల య్యారు.

# బిజెపి మండల కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు

**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 1 (ప్రభాతవార్త**

భారతీయ జనతాపార్టీ మండల కార్యదర్శి సిలివేరు శ్రీధర్‌ను గతనెల 27నే పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని బిజెపి మండల అధ్యక్షుడు బొడిగె సాయిశివగౌడ్ విలేకర్ల సమావేశంలో తెలిపారు. శ్రీధర్ మండలం లోని పార్టీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తించినందున పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.



# దళితబంధు లబ్ధిదారుల లిస్టుపైనభగ్గుమన్నదళితులు

## - కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన

మంథని - ప్రభాతవార్త

ప్రభుత్వం నిరుపేదలైన దళితులకు దళిత బంధు పథకం ద్వారా రూ.10లక్షలు లబ్ధిచేకూర్చి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో అమలు చేయగా మంథని మండలంలో కేవలం అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు మాత్రమే ధళితబంధు పథకాన్ని అమలు చేశారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దళితులు మంథని పట్టణంలో రాస్తారోకో ఆందోళన చేశారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళితబంధుకు అర్హులైన దళితులు పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఈ సందర్భంగా కాం గ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం, మండల అధ్యక్షుడు మంథని రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేల్పుల రాజు మాట్లాడుతూ మంథని నియోజకవర్గంలో దళితబంధుకు సంబంధించిన లబ్ధిదారులను పారదర్శకంగా ఎంపిక చేయకుండా అధికార పార్టీ కార్యకర్తలకు నాయకులకు, ప్రజాప్రతినిదులను ఈ పథకానికి ఎంపికి చేసిందని వారు ఆరోపించారు. దళితబంధు పథకం పార్టీలకు అతీతంగా అర్హులైన వారిని ప్రభుత్వం ఎంపిక చేయాలని వారు డిమాండ్ చేశారు. మంథని మండలంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు లబ్ధిదారుల లిస్టులో ఉన్నారని ఈవిషయంలో ప్రభుత్వం అసలైన లబ్ధిదారులకు దళితబంధు ఇవ్వకుంటే దళితులు ప్రభుత్వంపైన తిరగబడుతారని వారు అన్నారు. ప్రతి గ్రామంలో నిరుపేదలైన దళితులకు దళితబంధు అమలు అయ్యేవిధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అధికార పార్టీ ప్రలోభాలకు గురిచేస్తూ పార్టీ మారేవారికి దళితబంధు పథకాన్ని వర్తింప చేస్తున్నారని దళితబంధులో



ప్రజాప్రతినిదుల ప్రమేయం లేకుండా చూడాలన్నారు. రాబోయే ఎన్నిల్లో బిఆర్ఎస్ పార్టీని మట్టికరిపించటానికి దళితులే ముందుంటారని వారు అన్నారు. దళితబంధు పథకాన్ని ఉన్నవాళ్లకే అధికార పార్టీ ప్రజాప్రతినిధులకే ఇచ్చారని నిరుపేదలైన దళితులకు రాలేదని వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులను తమ గ్రామాల్లోకి రానిచ్చేది లేదని దళిత మహిళలు స్పష్టం చేశారు. అనంతరం దళితనాయకులు అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి ఆర్డీవో న్యాయం చేయాలని వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్‌కాచే, జంజర్ల శేఖర్, బూడిద శంకర్, అక్కపాక సదయ్య, మద్దెల రాజయ్య, కౌన్సిలర్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి, రాంరాజశేఖర్, కుడుదుల వెంకన్న, జమీల్ అహ్మద్, వేల్పుల పోచం, మంథని సురేష్, పేరవేనలింగయ్య యాదవ్, పార్వతి కిరణ్, లైశెట్టి రాజుతో పాటు పలువురు మహిళలు పాల్గొన్నారు.

# దళితబంధును అడ్డుకుంటే సహించేది లేదు

మంథని - ప్రభాతవార్త

ప్రభుత్వం పారదర్శకంగా మంజూరు చేసిన దళిత బంధు పథకాన్ని అడ్డుకుంటే సహించేది లేదని మండలంలోని దళిత బందు లబ్దిదారులు శుక్రవారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా లబ్దిదారులు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం మంథని ప్రాంతంలో దళితబంధు పథకాన్ని పారదర్శకంగా లబ్దిదారులను ఎంపిక చేసిందని దీనిపైన కాంగ్రెస్ పార్టీవారు రాజకీయం చేస్తున్నారని వారు అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన వారందరికి దళితబంధుకు ఎంపిక చేయటం జరిగిందన్నారు. దళితబంధు లబ్దిదారుల్లో కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కూడ ఉన్నారని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు అనవసరంగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తూ బిఆర్ఎస్ పార్టీపైన ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని దళితబంధుకు ఎంపికైన వారందరు అర్హులేనని వారు పేర్కొన్నారు. మరోసారి ఇలాంటి కార్యక్రమాలు



నిర్వహిస్తే కాంగ్రెస్ పార్టీకి తగినవిధంగా బుద్దిచెపుతామన్నారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు బడికెల సతీష్, కాసిపేట సమ్మయ్య, వేలు ్ల ల శ్రావణ్, వెంకటేశ్, పీక మల్లయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సఫాయి కార్మికుల కాళ్లు కడగటం కాదు కడుపు నింపే విధానం కావాలి

మంథని రూరల్ - ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఫాయి కార్మికుల కాళ్లు కడుగుతూ ఫోటోలకు ఫోజులిస్తున్నారని కాళ్లు కడిగితే సరిపోదని కడుపు నింపేవిధంగా విధానాలు ఉండాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ అన్నారు. శుక్రవారం మంథని మున్సిపాలిటీ ఆవరణలో ఆయన మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లతో కూడిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం పరిసరాల పరిశుభ్రత కోసం అనేక సమస్యలు ఎదుర్కొంటు చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్నారని కరోనా సమయంలో ప్రజల రక్షణకోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి విధులు నిర్వహించారన్నారు. ఎమ్మెల్యే నుండి ప్రధాని వరకు సఫాయి కార్మికుల కాళ్లు కడిగి శాలువాలు కప్పారని వీటితో వారి బతుకులు మారవన్నారు. సెప్టెంబర్ నెలలో సఫాయి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశలవారిగా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన అన్నారు. ఈ



కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు గడిపెల్లి మల్లేష్, కార్యదర్శి చిప్పకుర్తి చందు, నాయకులు సింగారపు గట్టయ్య, ఎడ్లపెల్లి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రమేష్

మంథని - ప్రభాతవార్త

మంథని మండలం గాజులపల్లి గ్రామానికి చెందిన దాడి రమేష్ శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరాడు. గత కొద్ది రోజుల క్రితం బిఆర్ఎస్ పార్టీలో చేరిన దాడి రమేష్ మనసు మార్చుకుని తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్నతల్లిలాంటి కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరి తప్పుచేశానని గ్రహించి తిరిగి కాంగ్రెస్ గూటికి చేరుకున్నానని ఆయన అన్నారు. వచ్చే ఎని ్నకల్లో ఎమ్మెల్యే శ్రీదర్‌బాబు



గెలుపుకోసం కృషిచేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుడుదుల వెంకన్న, వేల్పుల పోచం, ఎరుకల ప్రవీణ్, మంథని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పార్థివదేహానికి నివాళి

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త

మండలంలోని అయి లాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తమ్మెల్ల రాజం కుమారుడు తమ్మెల్ల అరవింద్ అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన పార్థివ దేహానికి కాంగ్రెస్ సీనియర్ జువ్వాడి కృష్ణారావు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట నాయకులు పన్నాల అంజిరెడ్డి, నక్క సుధీర్, ఏలేటి పుల్లారెడ్డి, తమె ్మల్ల కృష్ణ, గంగాధర్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాఖీ పండుగకు అధికంగా ఆదాయం సాధించిన మంథని డిపో

మంథని - ప్రభాతవార్త



రాఖీ పండుగ సందర్భంగా మంథని ఆర్టీసీ డిపోలో ఒక్కరోజు అధిక లాభాలు వచ్చాయని డిఎం రాజశేఖరం తెలిపారు. రాఖీ పండుగ రోజున మంథని డిపో పరిధిలో బస్సుల్లో మహిళలు అధిక మొత్తంలో ప్రయాణం చేశారని దీనితో ఒక్క రోజులో రూ.14,87,000 ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాఖీ పండుగ రోజు విధులు నిర్వహించిన ఆర్టీసీ ఉద్యోగులకు శుక్రవారం డిఎం ఆధ్వర ్యంలో స్వీట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ రామస్వామితో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు సవరణకు ప్రత్యేక క్యాంపెయిన్

మంథని - ప్రభాతవార్త

ఓటరు నమోదుకు అదేవిధంగా సవరణలకు సెప్టెంబర్ 2, 3తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహి ంచనున్నట్లు మంథని నియోజకవర్గం ఓటరు నమోదు అధికారి ఆర్డీవో హనుమ నాయక్ తెలిపారు. ఈ ప్రత్యేక క్యాంపెయిన్ ఉదయం 10.30గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఉంటుందన్నారు. 2023 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు నిండబోయే వారు తమ ఓటును నమోదు చేసుకోవచ్చునని ఆయ



తెలిపారు. ప్రత్యేక క్యాంపెయిన్‌లో ముసాయిదా ఓటరు జాబితా బిఎల్ఓ వద్దఉంటుందన్నారు. జాబితాలో ఓటరు పేరు ఉందో లేదో ఇతర సవరణలు ఉన్న అక్కడికక్కడే పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. అదేవిధంగా అన్ని పోలింగ్ కే ంద్రాల వద్ద బిఎల్ఓలు తప్పని సరిగా హాజరై అవసరమైన ఫారాలు సిద్దంగా ఉంచుకోవాలన్నారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అమృత వాటిక నిర్మాణం కోసం మట్టి సేకరణ

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆజాద్ అమృత్ మహోత్సవ్ ముగింపులో నా భూమి నా దేశం కార్యక్రమంలో భాగంగా ఢిల్లీలో పవిత్ర అమృత వాటికను నిర్మించేందుకు దేశంలో ప్రతీ గ్రామం నుంచి మట్టి సేకరణకు ప్రధాని మోడీ పిలుపునివ్వగా, బిజెపి రామగుండం అసెంబ్లీ కన్వీనర్ పిడుగు క్రిష్ణ ఆధ్వర్యంలో జనగామ మండలం 10వ డివిజన్ శ్రీ రామ నగర్‌లోని కోదండ రామాలయం మధు అయ్యగారు, శివాలయం శేఖర్ అయ్యగారు గృహం నుంచి మట్టి సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు వడ్డెపల్లి రాంచందర్, దుబాసి లలిత మల్లేష్, గాండ్ల ధర్మపురి, రాచకొండ కోటేశ్వర్, మిట్టపల్లి సతీష్ కుమార్, దేవిడ్‌రాజ్, సాగి కిషన్ రావు, జూపూడి అమరేందర్ రావు, మామిడి వీరేశం, బాషబోయిన వాసు, పంగ రవి, బండి రాము, కొమ్ము శ్రీనివాస్, మల్లేష్ యాదవ్, మాదాసు సుధాకర్, నూనె శ్రీకాంత్ తదితరులున్నారు.

# సునిషిత పరిశీలనతో మహత్తరమైన ఆవిష్కరణలకు పూనుకోవాలి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

సామాజిక స్పృహ, సునిషిత పరిశీలనతో విద్యార్థులు మహత్తరమైన ఆవిష్కర ణలకు పూనుకోవాలని , అంతర్వాణి ప్రేరణగా సామాజిక స్పృహ కలిగి నిత్య విద్యార్థులై ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని బిటెక్ నూతన విద్యార్థుల ఇండక్షన్ కార్యక్రమంలో మహాత్మాగాంధి విశ్వ విద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి సూచించారు.నూతనంగా విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాలలో ఎంసెట్ కౌన్సిలింగ్ ద్వారా కొత్తగా చేరిన విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాని ఇ ఆయన ముఖ్య అతిధిగా హాజరయి మాట్లాడారు. అందుబాటులో ఉన్న సాంకేతికతను వినియోగించుకుని ముందుకు సాగాలని,పట్టుదలతో విషయ పరిజ్ఞానాన్ని పెంచుకుని బాధ్యాతాయుతమైన సౌరులుగా ఎదగాలని ఆయన విద్యార్థులకు సూచించారు.తల్లిదండ్రుల కలలను సాకారం చేయడంతో పాటు దేశాభివృద్ధికి అవసరమైన మానవ వనరుగా అవతరించాలని అన్నారు.అధ్యాపకులను విద్యార్థులు మరియు వారి



తల్లిదండ్రులకు పరిచయం చేసి కళాశాలలోని వివిధ కోర్సులు, సదుపాయాల గురించి వివరించారు.గ్రంధాలయం మరియు ల్యాబ్‌లను సందర్శించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రేఖ, సిబ్బంది డా॥కౌతా శ్రీదేవి, డా॥చిట్యాల రవి, విజయ్‌కుమార్, శంకర్ రావు, శివశంకర్, అశ్విని, నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి, అవినాష్, స్వర్ణలత, రాజేశ్వరి, రామచంద్రుడు, అఫ్రీన్, శ్రీనివాస్ ఇతర అధ్యాపకులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పరామర్శ

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



మండలంలోని బెండల్ పహాడ్ గ్రామానికి చెందిన సింగిరెడ్డి అంజిరెడ్డి అనారోగ్యంతో అకాల మరణం చెందగా ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య మరియు స్థానిక నాయకులు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

జైనూర్, ప్రభాతవార్త :



ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఉద్యోగులకు అమలు చేస్తున్న సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉపాధ్యాయ సంఘం నాయకులు జైనూర్ తహసీల్దార్ షమీర్ అహ్మద్‌ఖాన్‌కు వినతిపత్రం సమర్పించారు. పెస్టెంబర్ 1న పెన్షన్ విద్రోహక దినంగా ఉపాధ్యాయులు పాటిస్తూ తమ డిమాండ్ పరిష్క రించాలని తహసీల్దార్ ఇచ్చిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌పీఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ ప్రిసిడెంట్ జాదవ్ రమేస్ పీఆర్‌టియూ మండల అధ్యక్షులు ఈ భూమన్న ప్రధాన కార్యదర్శి ఆత్రం దత్తు ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం, రేషన్ కార్డులు అందించాలి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



అర్హులైన పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పాటు రేషన్ కార్డులు అందించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని బ్రిడ్జిపై శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కడారి రాములు మాట్లాడుతూ రేషన్ కార్డులు లేక ఎంతోమంది నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని ఆరోపించారు. కరోనా లాక్‌డౌన్ సమయంలో ఇంటి అద్దె కట్టకపోతే నిరుపేదలను ఇంటి యజమానులు వెళ్లగొట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. వేములవాడలో డబుల్ బెడ్‌రూం నిర్మాణం అయినప్పటికీ కేటీఆర్ స్వంత జిల్లాలో అర్హులైన నిరుపేదలకు సర్వే చేసి డబుల్ బెడ్‌రూం వెంటనే ఇవ్వాలన్నారు. వేములవాడ నియోజకవర్గ స్థాయిలో డబుల్ బెడ్‌రూంలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. ఇండ్ల స్థలాలు ఉన్నవారికి మూడు లక్షల లోను ఇస్తామని సంవత్సరాలు గడిచినా ఇప్పటివరకు అందించలేదన్నారు. వెంటనే అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లతో పాటు రేషన్ కార్డు, ఐదు లక్షలు ఇంటి నిర్మాణానికి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి సిపిఐ ఎల్లా దేవరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల పోశెట్టి, సిపిఐ రూరల్ మండల కార్యదర్శి గాజుల పోశెట్టి, సిపిఐరూరల్ మండల కార్యదర్శి పండుగ పోచమ్మ, వేములవాడ పట్టణ అధ్యక్షులు, నాయకులు పెంట మల్లయ్య, గాజుల దేవ, గుమ్మ లక్ష్మణ్, మల్లేశం, చారి, క్రాంతి డప్పు శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి నాయకుల మట్టి సేకరణ కార్యక్రమం

జైనూర్, ప్రభాతవార్త :



రాజాధిక అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఆసిఫాబాద్ జిల్లా నియోజకవర్గ ఇంచార్జి కోట్‌నాక్ విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు బీజేపి పార్టీ అధ్యక్షులు కోట్నాక్ దౌలత్‌రావు ఆధ్వర్యంలో నాయకులు శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికి మట్టీ నమూనా సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ డిల్లీలో పవిత్ర అమృత వాటికను నిర్మించడానికి దేశంలో ప్రతి గ్రామం నుండి మట్టి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పార్టీ జాతీయ అధ్యక్షులు జగన్ ప్రకాష్ నడ్డ ఆదేశాల మేరకు నా భూమి నా దేశం ప్రచారంలో బాగంగా నేడు మట్టి నమైనా కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి కోట్నాక్ దౌలత్‌రావు, యువ మోర్చా జిల్లా కోశాధికారి చాహకటి గణేష్, బీజేపి ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి మిశ్రమ అమృత్‌రావు, బీజేపి మండల యువ మోర్చా అధ్యక్షులు అర్జున్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు ఉమేష్, మండల ఉపాధ్యాక్షులు దిలీప్, ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ఆత్రం అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## ధనికులకే మైనార్టీ రుణాలు ఇచ్చారని ధర్నా

జైనూర్, ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ నిరుపేద మైనార్టీలకు మైనార్టీ బంధు ఇచ్చారని నిరసన వ్యక్తం చేస్తూ శుక్రవారం మండల కేంద్రంలో మైనార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ మైనార్టీ బంధు పథకం ద్వారా నిరుపేద మైనార్టీలకు ఒక్కొక్కరికి లక్ష రూపాయలు మంజూరు చేసి ఉండగా బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు అధికారులు నిరుపేదలకు ఇవ్వకుండా నర్హులైన ధనికులకే మైనార్టీ పథకం సహాయం అందించాలని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం గతు చర్యలు తీసుకొని నిరుపేద మైనార్టీ బంధు పథకం ద్వారా లక్ష రూపాయల సహాయం అందేలా చూడాలని వారు డిమాండ్ చేశారు. నిరుపేదలకు ఇవ్వకుండా ధనికులకు ప్రధాన్యతిస్తూ లక్ష రూపాయలు ఎలా మంజూరు చేస్తారని ఇది అధికారుల పార్టీ నాయకుల వైఫల్యం అని వారు విమర్శించారు. ధర్నా చేస్తున్న మైనార్టీ నాయకులకు జైనూర్ ఎస్ఐ సందీప్ కుమార్, సముదాయించి విరమింప చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో మైనార్టీ నాయకులు, మైనార్టీలు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి

రామన్నపేట, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



కేవలం ఉద్యోగాలమద కాకుండా స్వయం ఉపాధితో యువత ముందుకు సాగాలని రామన్నపేట సిఐ మోతిరామ్ అన్నారు.శుక్రవారం రామన్నపేట బస్టాండ్‌లో విక్రమ్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన సైకిల్ స్టాండ్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు.ప్రయాణీకుల సౌకర్యార్థం బస్టాండ్‌లో సైకిల్ స్టాండ్ ఏర్పాటు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా విక్రమ్ ఆయనను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

## అన్ని వర్గాల ప్రజలకు అండగా కేసీఆర్ - ఎంపిపి

నార్కట్‌పల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



రాష్ట్రంలో కుల వృత్తుల ప్రోత్సాహానికి అన్ని వత్తుల వారికి కేసార్ అండగా ఉంటారని నార్కట్‌పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం ముఖ్యమంత్రి కేసీఆర్ చేనేత జీయో కలిగిన ప్రతి చేనేత కార్మికునికి రూ.2000 మరియు అనుబంధ కార్మికునికి రూ.500 ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని ప్రతి ఒక్కరి ఖాతాలలో డబ్బులు జమ చేసినారని ఆయన అన్నారు.ఇందుకు గాను నార్కట్‌పల్లి మండల చేనేత కార్మికుల తరఫున ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, చేనేత జౌళి శాఖ మంత్రి తారకరామారావులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఎన్ఎస్‌యుఐ మండల కో ఆర్డినేటర్‌గా బోడ వెంకటేష్

తిరుమలగిరి 01 ప్రభాతవార్త



ఎన్ఎస్‌యుఐ తిరుమలగిరి మండల కో ఆర్డినేటర్‌గా మున్సిపాల్టీ కేంద్రానికి చెందిన బోడ వెంకటేష్‌ను ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్ శుక్రవారం నియమించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యలపై పోరాటం చేస్తానని రానున్న సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. నా ఎన్నికకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం కార్యక్రమం

**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:**



నకిరేకల్ నియోజకర్గ కేంద్రం ఎస్ఎల్బిసి మరియు మార్కెట్ రోడ్డులో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రం అనే కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైదరవీందర్ ఇంటింటికి తిరుగుతూ కరపత్రం అందజేస్తూ స్థానిక సమస్యలు తెలుసుకుంటున్నారు. నకిరేకల్ నియోజకవర్గ కేంద్రం ఎస్ఎల్ఏబిసి మరియు మార్కెట్ రోడ్డులో కాంగ్రెస్పార్టీ హామీలు ప్రగతికి సోపానాలు అనే కరపత్రంలో కాంగ్రెస్ అధకారంలోకి రాగానే గ్యారెంటీగా అమలు చేయబోయే పథకాలను కరపత్రం ఇంటింటికి చేరవేసే కార్యక్రమంలో భాగంగా గడపగడపకు తిరుగుతూ స్థానిక సమస్యలు తెలుసుకుంటూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పరిష్కరిస్తామని హామీ ఇస్తూ కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీసింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్రెడ్డి, యూత్ కాంగ్రెస్ నకిరేకల్టౌన్ అధ్యక్షులు చనగోనిరాజశేఖర్ గౌడ్, వంటెపాకప్రసాద్, వంటె పాక నక్షత్, నర్సింగ్, మహేష్గౌడ్, మొహమ్మద్ జావీద్పాషా, చనగోని నాగరాజు, చెరుపల్లి సైదులు, మాచర్ల శేఖర్, మధు,పల్లపు ముత్యాలు, పట్టేటివెంకటేష్, పశుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జీవిత భీమా వారోత్సవాలు

**దేవరకొండ,1సెప్టెంబర్,ప్రభాతవార్త:**



భారతీయ జీవిత భీమా సంస్థ కార్యాలయంలో శుక్రవారం 67వ వార్శికోత్స వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా దేవరకొండ మున్సిపల్ కమీషనర్ వెంకయ్య ,బ్రాంచ్ మేనేజర్ జి.శ్రీనివాస్ జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 67 సంవత్సరాలుగా ఎల్ఐసి ఎంతో ప్రగతి సాధించి పాలసీదారులకు మెరుగైన సేవలను అందిస్తూ ,నీతి నిజాయతీగా పనిచేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏబిఎం డి.మునినాయక్,విస్తరణ అధికారులు పి.చెన్నకేశవులు, వి.లిమ్యా నాయక్, పి.శంకర్,డి.రఘురాం నాయక్, ఎం.సురేష్ నాయక్ , క్లియా అనుగోటి,ఎల్లయ్య,లియాఫి జాతీయ నాయకులు గాజుల రాజేష్, ఎల్ఐసి అధికారులు జె.శంకర్ నాయక్, వి.లచ్చిరాం నాయక్, సంతోషిరాణి, ఏజెంట్ల యూనియన్ నాయకులు పలుస శంకరయ్య, నోముల రాములు, అహ్మద్ పాషా, ఏ.లక్ష్మయ్య, పర్వతరెడ్డి, ఎల్ఐసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రెండవ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

### ... ఎమ్మెల్యేకు మెమొరాండం

**దేవరకొండ,1సెప్టెంబర్,ప్రభాతవార్త:**



గత 17రోజులుగా రెండవ ఏఎన్ఎంలు చేస్తున్న సమ్మె పట్ల ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్రెడ్డి కోరారు.ఏఎన్ఎంల నిరవధిక సమ్మె సందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్రకుమార్కు శుక్రవారం వారు మెమొరాండం అందజేశారు.ఏఎన్ల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.అనంతరం దేవేందర్రెడ్డి మాట్లాడుతూ ఏఎన్ఎంలు గత 20 సంవత్సరాలుగా నిర్విరామంగా ప్రజలకు ఆరోగ్య సేవలను అందిస్తున్నారని అన్నారు. ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని,ప్రభుత్వం వారి పట్ల మొండి వైఖరి తగదన్నారు.వారికి యూనిఫాం,టిఎ,డిఏలు ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రెండవ ఏఎన్ఎం యూనియన్ డివిజన్ నాయకులు చంద్రకళ, విద్యావతి, అరుణ, వెంకటమ్మ, కరుణ, ఇర్ఫత్, ప్రసన్న, అనిత, ధనమ్మ, విజయలక్ష్మి, పద్మ, సరిత, సౌజన్య, పద్మ, అన్నమ్మ, భవాని. విద్యావతి, నాగశ్రీ, భాగ్యమ్మ, పార్వతి, రుక్సానా, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఇచ్చిన ఇంటిస్థలాలను వారికే కేటాయించాలి ..

**నడిగూడెం సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



దళిత పేదలకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఇంటిస్థలాలను వారికే కేటాయించాలని మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మండలంలోని వల్లాపురం గ్రామంలో శుక్రవారం జరిగిన సిపిఎం సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వాలు దళిత పేదలకు ఇండ్ల నిర్మాణం నిమిత్తం ఇండ్ల స్థలాలు కేటాయించినందున రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం అన్యాయమన్నారు. గృహలక్ష్మి కింద సదరు స్థలాల్లో ఇండ్ల నిర్మాణం చేయించి ఇవ్వాలన్నారు. ఈనెల 10వరకు మండలవ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిపిఎం గ్రామశాఖ సమావేశాలు నిర్వహించి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈనెల 10 నుండి 17వరకు మండల వ్యాప్తంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత ్సవాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మదార్సాహెబ్, సయ్యద్ హుస్సేన్, హనీఫ్, వెంకటాచారి, కాసింసాహెబ్, శ్రీకాంతాచారి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి

**హాలియా, ప్రభాతవార్త. సెప్టెంబర్ 1:**



విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని పల్రెడ్డి పౌండేన్ ప్రాజెక్టు డైరెక్టర్ పల్రెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల మండలంలోని అనుముల, హాలియా, కొత్తపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఈవిద్యా సంవత్సరం నాల్గవ తరగతి చదివే విద్యార్థులకు వచ్చే విద్యా సంవత్సరంలో గురుకుల పాఠశాలలో ఐదో తరగతిలో ప్రవేశ పరీక్షకు సంబందించిన స్టడీ మెటీరియల్ను అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ మంచిగా చదువుకొని గురుకుల పాఠవాలలో సీటు సంపాదించి ఉన్నతమైన చదువులు చదివి మంచి ఉద్యోగాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జటావత్ చంద్రునాయక్, బూరుగు రాంమూర్తి, మచ్చ సునిత, పాఠశాల ఉపాధ్యాయులు లోక్యానాథ్, నిర్మల, వెంకటేశ్వర్లు, రజిత, మధు, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ వార్త

## దివ్యాంగుడికి మొబైల్ ఫోన్ బహుకరించిన ఎంపి కోమటిరెడ్డి

**నల్లగొండటౌన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



కాం గ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్, భువనగిరి ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. దివ్యాంగుడికి మొబైల్ ఫోన్ బహుకరించారు. నల్లగొండ పట్టణంలోని 31వ వార్డుకు చెందిన కర్నాటి పవన్కళ్యాణ్ పుట్టుకతోనే కంటిచూపు లేక ఇబ్బంది పడుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎంపి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దివ్యాంగుల ఫీచర్ ్స కలిగిన మొబైల్ ఫోన్ను ప్రతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్రెడ్డి ద్వారా శుక్రవారం పవన్కళ్యాణ్కు బహుమతిగా అందజేశారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ నాయకులు కత్తుల కోటి, జూలకంటి సైదిరెడ్డి, చింతపల్లి గోపాల్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసహాయం చేసిన చిరుమర్తి లింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ:**



నకిరేకల్ మున్సిపాలిటీ 8వవార్డుకు చెందిన చౌగోని సరిత క్రిమిసంహారక మందు సేవించి ప్రమాదవశాత్తు మరణించడంతో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతదేహాన్ని నకిరేకల్ ప్రభుత్వ హాస్పటల్లో సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.20వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వినతి

**తిరుమలగిరి 01 ప్రభాతవార్త**

సెప్టెంబర్ 1వ తేదిని పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటిస్తూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని శుక్రవారం తహసీల్దార్ రమణరెడ్డికి పిఆర్టియు మండలశాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. మండలంలో పనిచేస్తున్న అన్ని పాఠశాలల్లో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలుపుతూ విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు మండల అధ్యక్షుడు ఆలకుంట్ల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు రమేష్, మండల అసోషియేట్ అధ్యక్షులు పుల్లయ్య, సభ్యులు వెంకటేశ్వర్లు, బ్రహ్మం, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## తెలుగుదేశం పార్టీ మండలం జనరల్ బాడీ మరియు నూతన మండల కమిటి ఎన్నిక



**కేతేపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త :** కేతేపల్లి మండలంలోని స్థానిక జ్యోతి ఫంక్షన్‌హాల్ యందు జరిగినటువంటి మండల తెలుగుదేశం పార్టీ జనరల్ బాడీ సమావేశం మరియు నూతన మండల కమిటి ఎన్నిక కార్య క్రమం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నకిరేకల్ నియోజక వర్గ ఇంచార్జి యాతకుల అంజయ్య హాజరై నూతన మండలకమిటిని అందరి అభిప్రాయాలను స్వీకరించి ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. ఈ కార్య క్రమానికి ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీని బలోపేతం చేయటంలో భాగంగానే ఈ కార్యక్రమం అని త్వరలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అవసరమైతే అన్ని స్థానాలకు పోటీ చేసే పరిస్థితి ఉన్నదని అధినేత చంద్రబాబు నాయుడు ఆలోచిస్తున్నారని తెలంగాణలో తెలుగుదేశం అధికారంలో ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి కల్లముందు కనిపిస్తుందని, ఈరాష్ట్రంలో మాది కింగ్ మేకర్‌పాత్రని వారన్నారు. కేతేపల్లి మండల కమిటిని ఎన్నిక జరిగినది. గతంలో అధ్యక్షులుగా ఉన్నటువంటి కిన్నెర రాములు అనారోగ్యంతో బాధపడు తున్నందున వారిస్థానంలో గతంలో ప్రధాన కార్యదర్శిగా పనిచేసినటువంటి కొండ కిందిగూడెం గ్రామం దోనాల వెంకట్‌రెడ్డిని కేతేపల్లి మండల అధ్యక్షులుగా నియమించనైనది. ప్రధాన కార్యదర్శిగా గుండాల వెంకన్న, మండల ఉపాధ్యక్షులుగా బాధిని భిక్షంగౌడ్, కార్యదర్శిగా వల్లపు నరేష్‌ని నియ మించనైనది. ఈ కార్య క్రమంలో పాల్గొన్నటువంటి నాయకులు తెలుగు దేశం పార్టీ భువనగిరి పార్లమెంట్ కమిటి అధికార ప్రతినిధి నక్కరామ్ భనేష్ ముదిరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి గద్దపాటి వెంకటేశ్వర్లు మరియు రాష్ట్ర బిసిసెల్ కార్యనిర్వాహక కార్యదర్శి దొమ్మాటి సైదులు శివ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన వారిచేత ప్రమాణ స్వీకారం చేయించి వారికి నియామక పత్రాలను అందజేసి వారిని శాలువాతో సన్మానం చేయడం జరిగింది.




## కోట జానయ్యను పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన దైద రవీందర్

**కేతేపల్లి,సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:** కేతేపల్లి మండలం చీకటిగూడెంలో కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామశాఖ అధ్యక్షులు కోట జానయ్య అనారోగ్యానికి గురవడంతో శుక్రవారం కాంగ్రెస్‌పార్టీ నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి దైద రవీందర్ పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కోట పుల్లయ్య, మైనార్టీసెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ యండి యూసుఫ్‌జానీ, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బయ్య ముత్తయ్య యాదవ్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు నకిరేకంటి మంగమ్మ, చీకటిగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ కార్యదర్శి కోట వెంకన్న, ఉపాధ్యక్షులు గోపయ్య, ఎన్ఎస్‌యుఐ నాయకుడు గణేష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభాకర్, వడ్డే నాగేశ్వర్‌రావు, రామకోటయ్య, బలరాములు, కోట యాదగిరి, కోట చినరామయ్య, రామ కృష్ణ, వడ్డే ఎల్లెష్,వడ్డే శ్రీను, మహిళా కాంగ్రెస్ నాయకురాలు నాగమణి, నారాయనమ్మ, ధనమ్మ,రజిత మరియు మహిళా కాంగ్రెస్ నాయకురాళ్ళు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పూలమాల వేసి నివాళులర్పించిన ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

**కేతేపల్లి, సెప్టెంబర్ 01, ప్రభాతవార్త:**



సిపిఎం సీనియర్ నాయకులు లక్కపాక మీనయ్య (94) అకాల మరణంపట్ల ఆపార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కేతేపల్లి మండలం తుంగతుర్తి గ్రామంలో శుక్రవారం నాడు మీనయ్య ఇంటి వెళ్ళి మృతదేహంపై ఎర్రజెండాను కప్పి, పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటా డుతూ కమ్యూనిస్టునాయకుల పుట్టినిల్లుగా చెప్పుకునే తుంగతుర్తిలో మంచి కమ్యూనిస్టుగా మీనయ్య పనిచేశారని, కడవరకు కమ్యూనిస్టుగా ఉండడమే కాకుండా తన కుమారుడు కూడా కమ్యూనిస్టు కార్యకర్తగా నిలబెట్టడంలో కీలక పాత్ర వహించి, పార్టీఅభివృద్ధికి చేసిన కృషి మరువలేనిదని కొని యాడారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున, జిల్లా కమిటి సభ్యులు బొజ్జచిన్న వెంకులు, జిట్ట నగేష్,మర్రి వెంకటయ్య, లూర్థు మారయ్య, కె.శోభన్, ఆదిమళ్ళ సుధీర్, చెనగోని నాగయ్య, ధన్‌రాజు, కోటేష్,శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక,శారీరక ధృడత్వానికి దోహదపడతాయి

### :పిఏసీఎస్ చైర్మన్ వల్లపురెడ్డి

**పెద్దఅడిశర్లపల్లి, సెప్టెంబర్01,ప్రభాతవార్త:** క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి దోహదపడుతాయని, విద్యార్థి దశ నుండే పిల్లలు చదువుతో పాటు ఆటల పోటీలలో కుడా రాణించాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పిఏసీఎస్ చైర్మన్ యల్గూరి వల్లపురెడ్డి అన్నారు, శుక్రవారం నాడు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణలో భాగంగా మండలంలోని అజ్మాపురం గ్రామపంచాయతీలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన మండలస్థాయి క్రీడా పోటీలకు ఆయన ముఖ్య అతిధిగా హాజరై ఆయన ప్రారంభించారు, ఈసందర్భంగా మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు, అంతే కాకుండా క్రీడలు మానసిక ఒత్తిడి తగ్గించడంతో పాటు శారీరక దృఢత్వం పెంపొందడంతో పాటు వ్యక్తుల మధ్య స్నేహపూర్వకమైన సంబంధాలు ఏర్పాడుతాయని అన్నారు,క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతోగానో దోహదపడుతాయని అన్నారు, అనంతరం ఎంఈవో తరి రాములు మాట్లాడుతూ పోటీలలో వాలీబాల్, ఖోఖో, కబడ్డీ, టెన్నికాయిట్ వంటి అన్ని రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుంది, ఈ పోటీలతో గెలుపుపొందిన విద్యార్థులను జిల్లాస్థాయికి పంపించినుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అర్వపల్లి సరితనర్సింహ్మా, స్థానిక సర్పంచ్ ఆదిరాల నాగేష్, ఎంఈవో తరి రాములు, ఎంపిటీసీ నాగమణి శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన సహాయ కార్యదర్శి తోటకూరి పరమేష్, ట్రస్ట్ నెంబర్ లక్ష్మినారాయణ, ప్రధానోపాధ్యయులు శ్రీధర్, పిఈటిలు, సిఆర్‌పి రవిందర్, పాఠశాల చైర్మన్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అల్పాహారం అందజేత

**బీబీనగర్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



బీబీనగర్ మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొర్ర రమేష్ జన్మదిన వేడుకల సందర్భంగా రాయరావుపేట గ్రామంలోని శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ సమక్షంలో ప్రభుత్వ పాఠశాలల్లో సుధాకరన్న ట్రస్టు ద్వారా విద్యార్థులకు సమకూర్చిన అల్పాహారంను పంపిణీ చేశారు. వేడుకల్లో మండల ప్రజా ప్రతినిదులు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులున్నారు.

## మేరా మాటి మేరా దేశ్ కార్యక్రమం

**చింతపల్లి,1సెప్టెంబర్,ప్రభాతవార్త:** మేరా మాటి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలోని 33,34,35 బూతులలో మట్టి సేకరణ కార్యక్రమాన్ని శుక్రవారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చినమోని రాములు హాజరై మాట్లాడుతూ మనం పుట్టిన ఈ నేలకు నమస్సులు తెలియజేస్తూ, ఈ మట్టిలో పుట్టిన వీరులకు వందనం సమర్పణ భావంతో దేశంకోసం ప్రాణాలు అర్పించిన వీరులను స్మరించుకునేలా దేశ రాజధానిలో స్థూప నిర్మాణానికి ప్రధాని నరేంద్రమోది పిలుపుమేరకు పార్టీలకు అతీతంగా దేశభక్తులందరూ ఈనేల మట్టి సేకరణ జరుగుతుందన్నారు. పుట్టిన నేల, నన్నుకన్న ఈ దేశం మన మట్టికి నమస్సులు, మన వీరులకు వందనాలు అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో శివర్ల రమేష్ యాదవ్, సముద్రాల నగేష్, బొడ్డు మహేష్, సోమరాజు ప్రదీప్, చింతపల్లి గ్రామ పెద్దలు, యువ కులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్‌లో డ్రై డే వేడుకలు

**చౌటుప్పల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని స్థానిక 17వ వార్డులో శుక్రవారం డ్రై డే వేడుకలను నిర్వహించారు. వేడుకలకు డిఎంహెచ్ఓ డా॥మల్లికార్జున్‌రావు హాజరై కాలనీల్లో, నివాస ప్రాంతాల్లో నిల్వ ఉన్న నీటి నిల్వలను తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి ఒక్కరి ఇండ్లల్లో మురుగునీరు నిల్వలు పేరుకపోకుండా పాత వస్తువులను ఎప్పటికప్పుడు తీసివేయాలన్నారు. దీంతో దోమల నివారణ అరికట్టవచ్చన్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్‌గౌడ్, డా॥సుమన్ కల్యాణ్, కాటం రాజు, సత్యనారాయణ, పద్మ, ఆశా వర్కర్లు తదితరులున్నారు.

## నేడు, రేపు ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం : జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ: భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అనుసరించి నేడు, రేపు (సెప్టెంబర్ 2,3 తేదిలలో) జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఆర్.వి. కర్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. నేడు, రేపు బూత్‌స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాలలో అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు. 1 అక్టోబర్ 2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారందరు కూడా ఓటరుగా నమోదు చేసుకోవాలని, ఇప్పటికే ఓటరుగా నమోదు అయిన వారు, వారి యొక్క ఓటరు నమోదు నందు ఏమయినా సవరణలు ఉన్నట్లయితే సంబంధిత బూత్‌స్థాయి అధికారిని సంప్రదించాలని ఆయన తెలిపారు. పోలింగ్ బూత్‌లలో నేడు, నిర్వహించనున్న ప్రత్యేక ఓటరు నమోదు క్యాంప్‌లు వినియోగించుకోవాలని ఆయన ఈప్రకటనలో పేర్కొన్నారు.

# ఐటి హబ్ నల్లగొండకు మణిహారం

- కెసిఆర్, కెటిఆర్, జగదీశ్‌రెడ్డికి రుణపడి ఉంటా
- రెండవసారి గెలిచి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తా
- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి




నల్లగొండటౌన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త : గత కాంగ్రెస్ నాయకులు ఐటి హబ్ తెస్తాం అని మభ్యపెట్టారు మాట తప్పారని కెసిఆర్ ప్రభుత్వంలో నల్లగొండ ఐటి హబ్లగొండకు మణిహారంలా నిలిచిందని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. త్వరలో జిల్లా కేంద్రంలో ప్రారంభమయ్యే ఐటి హబ్ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని లక్ష్మి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించేలా ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్, జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి చొరవతో రూ.95కోట్లతో ఐటి హబ్ మంజూరు చేశారని 100శాతం నిర్మాణం పూర్తి జరిగిందని తెలిపారు. ఐటి హబ్‌లో నియామకాల కోసం మెగా జాబ్‌మేళా నిర్వహించామని ఇప్పటి వరకు 12వేల మంది యువత రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. మొత్తం 3600మందికి అవకాశాలు ఉన్నాయని, ఇప్పటి వరకు 15 కంపెనీలు వచ్చాయని, మొత్తం 50 కంపెనీలు భవిష్యత్‌లో వస్తాయని పేర్కొన్నారు. పుట్టిన గడ్డ రుణం తీర్చుకునేందుకు నల్లగొండకు చెందిన ఎన్ఆర్ఐలు ఐటి హబ్‌లో తమ కంపెనీలను ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. నల్లగొండకు ఐటి హబ్ కొత్త అందాన్ని తెచ్చిందన్నారు. ఐటి హబ్ ఇచ్చిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కి, కెటిఆర్‌కి, మంత్రి జగదీష్‌రెడ్డికి ఎప్పటికి రుణపడి ఉంటామని తెలిపారు. నల్లగొండ ఎమ్మెల్యేగా అవకాశం ఇచ్చారు సిఎం కెసిఆర్, మళ్లీ టికెట్ ఇచ్చారు రెండవసారి నల్లగొండలో గెలిచి అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం అన్నారు. నల్లగొండలో బిఆర్ఎస్ గెలిస్తేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ ాార్యక్రమంలో ాస్కొ సీఈవో శ్రీకాంత్ సిన్హా, మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, వివిధ వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల ప్రతినిధులు, ఇతర ప్రజా ప్రతినిధులుపాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చొరవతో గుట్ట కింద అభివృద్ధికి రూ.25 కోట్లు మంజూరు

### హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

యాదగిరిగుట్ట ప్రభాతవార్త : యాదగిరిగుట్ట కింద గల ప్రాంత అభివృద్ధికి ప్రభుత్వ విఫ్ మరియు స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి చొరవతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.25కోట్లు మంజూరు చేసిందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కారే వెంకటయ్య అన్నారు. శుక్రవారం స్థానిక గొంగిడి నిలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. మంత్రి కేటీఆర్ గతంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని, యాదగిరిగుట్టపై ముఖ్యమంత్రి కేసిఆర్ అభివృద్ధి చేస్తే గుట్ట కింద అభివృద్ధికి నేను సహకరిస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం రూ.25కోట్లు నిధులు విడుదల చేశారని, వీటితో స్థానికంగా నెలకొని ఉన్న మురికి కాలువల సమస్యలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యలు, సీసీ రోడ్ల సమస్యలను పరిష్కరించడానికి త్వరిత గతిన ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డితో కొబ్బరికోయ కొట్టి పనులను ప్రారంభించి నెల రోజుల్లోగా పూర్తి చేస్తామని, అదేవిధంగా పాతగుట్టలలోని సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని, పాతగుట్ట టర్నింగ్ నుండి పాత గుట్ట వరకు 5 మీటర్ల డాంబర్ డబుల్ రోడ్డు నిర్మించడానికి రూ.2.5కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధుల మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విఫ్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రే వెంకటయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ గడ్డమీద రవీందర్‌గౌడ్, టీఆర్ఎస్ మున్సిపల్ వైస్ చైర్మన్ కాటంరాజు నాయక్, బాపట్ల నరేష్, కౌన్సిలర్‌లు, నాయకులు పాల్గొన్నారు.



# బిజెపినుంచి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

### బిఆర్ఎస్‌తోనే పేదలకు మేలు .. ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ,1సెప్టెంబర్,ప్రభాతవార్త : బిఆర్ఎస్‌తోనే పేదలకు మేలు జరుగుతుందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన బిజెపి పార్టీనుంచి 50 మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరినవారికి గులాబి కండువాలు కప్పి ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని అన్నారు. సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని , ప్రతి కార్యకర్త కుటుంబానికి గులాబి పార్టీ అండగా ఉంటుందని రవీంద్రకుమార్ భరోసా ఇచ్చారు.బిఆర్ఎస్ పార్టీలో 100 రూపాయలు చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి 2లక్షల రూపాయలు అందస్తున్నామన్నారు.పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త క్రమశిక్షణ నిబద్దతతో పనిచేసి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. పార్టీలో చేరినవారిలో బిజెపి మండల కార్యదర్శి చిలువేరు శ్రీధర్, బూత్ అధ్యక్షులు నూతనగంటి కోటేష్, నూతనగంటి వెంకటేశ్వర్లు, కోమడ్ల దశరథ, చిలువేరు శ్రీనివాసులు, బొడ నాగరాజు,గందె సంపత్, ఎండి.సయ్యద్, రాజు, సయ్యద్ ముక్తర్, గండూరి రఘు, కొండ రాములు, నేనావత్ అశోక్ నాయక్, వెంకట చారి,నరేంద్రచారి,ఎస్‌కె సాదిక్,దామెర అనిల్ రమావత్ శ్రీను, ఎండి అంజద్, గోవర్ధన్ చెరుపల్లి వెంకటేశ్వర్లు,బండారు లక్ష్మయ్య, రవి,మల్లేష్,తిరుమలేష్,తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి ,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రమావత్ దస్రు,మాజి ఎంపిపి మేకల శ్రీనివాస్‌యాదవ్, ఉప సర్పంచ్ గంధం సురేష్, బిఆర్ఎస్ పట్టన అధ్యక్షుడు ఎలిమినేటి సాయి,అబ్బానబోయిన శ్రీను, కోడిదాల వెంకటయన, బొడ్డుపల్లి కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### ఎమ్మెల్యే రవీంద్రకుమార్



చింతపల్లి,ప్రభాతవార్త : గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు.శుక్రవారం ఊరు మన ప్రభుత్వం మన పథకాలు కార్యక్రమంలో భాగంగా చింతపల్లి మండలం పికె మల్లెపల్లి గ్రామంలో రూ.69లక్షల రూపాయల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ మాట్లాడుతూ తెలంగాణలో అన్ని వర్గాలకు మంచి చేయడమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం అన్నారు. దేశంలో ఏరాష్ట్రంలో జరగని అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణలో జరుగుతున్నాయని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయని అన్నారు.పేద విద్యార్థులకోసం గురుకులాలు, విదేశి ఉన్నత విద్యకోసం ఓవర్సీస్ స్కాలర్ షిప్,అదేవిదంగా రైతుల సంక్షేమం కోసం రైతుబీమా,రైతుబంధు, ఉచిత విద్యుత్, తదితర పథకాలు అమలు చేస్తున్నారని, గ్రామస్తులకు పథకాలపై అవగాహన కల్పించాలని కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, చింతపలి మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, మాజి మండల పార్టీ అధ్యక్షుడు నట్వ గిరిధర్, రైతుబంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యసాగర్‌రావు,మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గోపిడి కిష్టారెడ్డి, స్థానిక సర్పంచ్ కొప్పుల పార్వతమ్మ అమర్‌నాథ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉజ్జయిని నరేందర్‌రావు, ప్రచార కార్యదర్శి వింజమూరి రవి,బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్,ఎస్టీ సెల్ అధ్యక్షులు రమావత్ కొండల్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

### వట్టే జానయ్య బాధితుల్లో

# తుంగతుర్తి వాసులు



ఆర్డివోకు వినతిపత్రం ఇస్తున్న బాధితులు

తుంగతుర్తి 01 ప్రభాతవార్త : ఉమ్మడి జిల్లా డిసిఎంఎస్ చైర్మెన్ ఒట్టే జానయ్య యాదవ్ బాధితుల్లో తుంగతుర్తి మండలానికి చెందిన దాదాపు 50 మందికి పైగా ఉన్నామని తాము కొనుగోలు చేసిన ప్లాట్లలో జానయ్య అనుచరులు బెదిరిస్తున్నారని ఆరోపిస్తూ ఇటీవల జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్‌తో పాటు ఆర్డివోకు తమకు న్యాయం చేయాలంటూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము 2006 సంవత్సరంలో సూర్యాపేటలోని గాంధీనగర్ వద్ద జానయ్య ఇంటి ముందు గ్రామపంచాయతీ పర్మిషన్‌తో ఒట్టే జానయ్యతో పాటు మండల పరిధిలోని అన్నారం గ్రామానికి చెందిన మామిడి శ్రీను కలిసి వెంచర్ ఏర్పాటు చేశారు. ఈ వెంచర్‌లో తుంగతుర్తి, గానుగుబండ, తూర్పుగూడెం, బండరామారం తదిదర గ్రామాలకు చెందిన పలువురు ప్లాట్లను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో తమ పిల్లల పెళ్లిళ్లకు అవసరం వస్తుందని భావించి కొనుగోలు చేసినట్లు తెలిపారు. వెంచర్ విక్రయదారులు 364 ఆ సర్వే నెంబర్‌తో తమ ప్లాట్లను హద్దు రాళ్లను చూపిస్తూ రిజిస్ట్రేషన్ చేసినట్లు తెలిపారు. వాస్తవంగా అట్టి వెంచర్ 415 సర్వే నెంబర్‌లో ఉంది. దీంతో తాము మోసపోయామంటూ గ్రహించి డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన ప్లాట్లను తమను మోసం చేశారని అధికారుల ముందు వాపోయారు. ఇప్పటికైన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తాము కొనుగోలు చేసిన ప్లాట్లను తమకు ఇప్పించే విధంగా అధికారులు ప్రయత్నం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# మహిళా రక్షణలో దూసుకుపోతున్న షీ టీమ్స్: జిల్లా ఎస్పి కె.అపూర్వరావు

**ఫిర్యాదుల స్వీకరణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం**
**మహిళలను వేధించే వారిపట్ల**
**సింహస్వప్నంగా పని చేస్తున్న షీ టీం బృందాలు**
**నల్లగొండ జిల్లా పరిధిలో ఆగస్టు నెలలో**
**మొత్తం 23 ఫిర్యాదులకు పరిష్కారం**



ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: తెలంగాణారాష్ట్ర సాధన జరిగిన తర్వాత మహిళల రక్షణకు పెద్దపీట వేయాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆలోచన, ఆశయాలకు నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తూ మహిళల రక్షణలో యావత్ భారత్ దేశంలో తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రభాగంలో నిలిపాయి. షీ టీమ్స్ పోలీస్ బృందాలు, రాష్ట్ర వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు,కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటదేగ కళ్ళతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్‌టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్నికల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ మన్ననలు అందుకుంటున్నాయి. మహిళల సమస్యలపై ఫిర్యాదు చేయడానికి సంప్రదించాల్సి న నెంబర్లు నల్లగొండ జిల్లా షీ టీమ్ నెం. 8712670235, కె.అపూర్వరావు ఎస్పి 8712670200,కెఆర్‌కె ప్రసాద్‌రావు అధనపు ఎస్పీ 8712670201,ఆర్. గోపి సిఐ ఆఫ్ పోలీస్ షీటీమ్స్ 8712596748 నెంబర్లకు నేరుగా పిర్యాదు చేయవచ్చు.

**ఆగస్టు నెలలో కొన్ని కేసుల వివరాలు:**

1. ఒక అమ్మాయిని ఇన్‌స్ట్రాగ్రాం ద్వారా పరిచయం అయి ఆమెకు మాయమాటలు చెప్పిఆమె ఫోటోలు తీసుకొని ఇబ్బంది పెట్టుచూ వేధిస్తుండగా షీటీమ్‌కి ఫిర్యాదు ఇచ్చినారు.ఈ ఫిర్యాదు విషయంలో షీటీమ్ పోలీసులు ఆవ్యక్తిని గుర్తించి పిలిచి కౌన్సిలింగ్ చేసి మళ్ళీ ఈ అమ్మాయి జోలికి వెళ్ళకుండా చేసి ఫోటోలు పూర్తిగా డిలీట్ చేయించారు.

2.ఒక ఆకతాయి అమ్మాయి వెంట పడి వేధిస్తుండగా ఆమె అతని బాధ భరించలేక షీటీమ్‌కి పిర్యాదు ఇచ్చినారు. ఈపిర్యాదు విషయంలో షీటీమ్ పోలీసులు ఆ వ్యక్తిని గుర్తించి కౌన్సిలింగ్ చేసి మళ్ళీ ఆ అమ్మాయి జోలికి వెళ్ళకుండా చేసి కేసు పెట్టనైనది.

3.ఇద్దరు అబ్బాయిలు నల్లగొండ పట్టణంలో అమ్మాయి వెంట పడి వేధిస్తుండగా వారు షీటీమ్‌కి ఫిర్యాదు ఇచ్చినారు. ఈపిర్యాదు విషయంలో షీటీమ్ పోలీసులు ఆ వ్యక్తిని గుర్తించి కౌన్సిలింగ్ చేసి మళ్ళీ ఆ అమ్మాయి జోలికి వెళ్ళకుండా చేసి వారిపై పోక్సో కేసు రిజిష్టర్ చేయించి జైలుకి పంపనైనది.

ఈ సందర్భంగా యస్.పిమాట్లాడుతూ మైనర్ బాలికలపై, మహిళలపై లైంగిక వేదింపులు జరుగుతున్నా మీరు మొదటగా మాకు తెలియపరిస్తే మీకు ఇబ్బంది లేకుండా చూడగలము మీరు చెప్పకుండా బయపడుతూ ఉంటే సమస్య పరిష్కారముకాదు ఇంకా ఎక్కువగా అవుతుంది. సామాజిక మాధ్యమాలలో తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటిని ఎత్తవద్దని సూచిస్తున్నారు. ఆగస్టు నెలలో వచ్చిన పిర్యాదులు ఎఫ్ఐఆర్ 1, పెట్టి కేస్ 27, అవేర్‌నెస్ ప్రోగ్రాం 52, కౌన్సిలింగ్ 33 మందికి ఇవ్వనైనది.రెడ్ హ్యాండెడ్‌గా 10మందిని పట్టుకోనైనది అని తెలిపారు.



# బూత్ లెవెల్ అధికారులతో ఓటరు నమోదు అధికారి సమావేశం

**18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరినీ ఓటర్‌గా నమోదు చేయాలి: ఆర్డీవో ఎన్. రవి**



ప్రభాతవార్త ప్రతినిధి,నల్లగొండ: తహశీల్దార్ కార్యాలయము నల్లగొండ యందు బూత్ లెవెల్ అధికారులతో ఆర్డీవో మరియు 92 ఓటరు నమోదు అధికారి నల్లగొండ సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి ఆర్డీవో ఎన్.రవి మాట్లాడుతూ రెండవ ఎస్ఎస్ఆర్ 2023 యందు పోయిన శని,ఆదివారాలలో స్పెషల్ క్యాంపెయిన్ డేస్ నిర్వహించామని, ఈ శని,ఆది వారాలలో (సెప్టెంబర్ 2,3 తేదీలలో) కూడా స్పెషల్ క్యాంపెయిన్ డేస్ ఉన్నందున ప్రతి బూత్‌స్థాయి అధికారి పోలింగ్ కేంద్రాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు ఉండి ఓటర్ నమోదు ఫారం 6 దరఖాస్తులు మరియు ఓటర్ జాబితాలోని సవరణలకు సంబంధించిన ఫారం 8 ధరఖాస్తులను తీసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా ఫామ్ ప్రాసెస్ యందు బిఎల్ఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నల్లగొండ శ్రీనివాస్,మరియు బూత్ లెవల్ సూపర్వేజర్లు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ బీట్ అధికారిపై దాడి



**మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

అనుమతి లేకుండా అటవీ భూముల్లో ప్రవేశించడమే కాకుండా ట్రాక్టర్‌తో నర్సరీ విద్యుత్ తీగను దగ్ధం చేసిన వ్యక్తిని ప్రశ్నించిన పాపానికి మేము ఎమ్మెల్యే మనుషులు అంటూ మమల్నే ప్రశ్నిస్తావా అంటూ..ఫారెస్ట్ బీట్ అధికారిపై కర్రతో దాడి చేసి గాయపరిచిన సంఘటన మిర్యాలగూడ మండలం కాల్వపల్లి పరిధిలోని శుక్రవారం జరిగింది. బాధితుడు ఫారెస్ట్ అధికారి ప్రవీణ్‌రెడ్డి కథనం మేరకు మిర్యాలగూడ కాల్వపల్లి శివారులో ఇటుకబట్టీలు నిర్వహిస్తున్న సుబ్బారావు అనే వ్యక్తి అటవీ భూముల్లో ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తీసుకపోయేందుకు తన ట్రాక్టర్‌తో అనుచరులతో వచ్చారని, ఈ క్రమంలో అటవీశాఖల అధ్వర్యంలో నిర్వహిస్తున్న నర్సరీకి సరఫరా అవుతున్న విద్యుత్ వైర్ ధ్వంసం అయిపోయిందని తెలిపారు. ధ్వంసమైన వైరును తిరిగి ఏర్పాటు చేయాలంటూ సదరు సుబ్బారావును ప్రశ్నించడంతో కోపోద్రిక్తుడైన సుబ్బారావు అతని అనుచరులు బీట్ అధికారి ప్రవీణ్‌రెడ్డిపై కర్రతో తలపై దాడి చేయడంతో చేతులు అడ్డుపెట్టుకోగా చేతికి గాయమైందని వాపోయారు.నర్సరీ ఉద్యోగులు, దామరచర్లకు చెందిన సెక్షన్ అధికారి సిహెచ్ రాములు అక్కడికి వెళ్ళి ప్రవీణ్‌రెడ్డిని కాపాడి మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారని తెలిపారు. ధ్వంసమైన వైరును యదాతధంగా ఏర్పాటు చేయాలనడంతో నాన్న దుర్భాషలాడుతూ దౌర్జన్యానికి పాల్పడ్డారంటూ ప్రవీణ్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మిర్యాలగూడ రేంజర్ ఆనంద్‌రెడ్డికి తెలియజేయడంతో పాటు మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# ప్రణాళికబద్ధంగా ఎన్నికల ప్రచారం

- అధికార పార్టీ, అధికారుల ఆగడాలు చాలించండి
- హుజూర్‌నగర్‌నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తా
- సాగర్ నీరు విడుదల చేయకపోతే ఆందోళన



**నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త**

జరగనున్న అసెంబ్లీ ఎన్నికలలో ప్రణాళికాబద్ధంగా ప్రచారం నిర్వహించనున్నట్లు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు, కెప్టెన్ నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయన శుక్రవారం నేరేడుచర్లలోని ఎస్ఆర్ ఫ్రైడ్ ఫంక్షన్ హాల్‌లో నేరేడుచర్ల, గరిడేపల్లి, పాలకీడు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటర్ లిస్ట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి సవరణలు దరఖాస్తు చేయాలన్నారు. ప్రతి 100 ఓట్లకు ఒక సమన్వయకర్తను నియమించాలని, ప్రతి బూత్‌కు వాట్సప్ గ్రూప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పార్లమెంట్ సభ్యునిగా పార్లమెంట్‌లో తన వాణిని వినిపించి ఈ ప్రాంతానికి న్యాయం చేశానని పేర్కొన్నారు. తెలంగాణలో 70 స్థానాలు, 5 రాష్ట్రాలలో జరగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ గెలుపొందుతుందని దేశవ్యాప్తంగా ఇండియా కూటమి విజయం సాధించి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని జోస్యం చెప్పారు. రెండు మూడు రోజుల్లో సాగర్ నీరు విడుదల చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ ఒక కార్యకర్తకు ఇబ్బంది వచ్చినా కాంగ్రెస్ పార్టీ శ్రేణులంతా ఏకమై అక్రమ కేసులకు వ్యతిరేకంగా పోలీస్ స్టేషన్లను ముట్టడించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ఈడి, సిబిఐను ఎలా అడ్డం పెట్టుకున్నారో తెలంగాణలో కూడా పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని అణిచి వేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న మాదిగలకు, ముదిరాజులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని, దళితులకు, గిరిజనులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయలేదని కానీ హుజూర్‌నగర్ ఎమ్మెల్యే మాత్రం 300 ఎకరాల కబ్జా చేశాడని ఆరోపించారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి తక్కువ, మాటలు ఎక్కువ అని విమర్శించారు. ఏఐసిసి పిసిసి అనుమతితో హుజూర్‌నగర్ నియోజకవర్గం నుండి రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తానని పేర్కొన్నారు. తాను ఇటీవల పార్టీ మారతానని వినిపిస్తున్న ఆరోపణలలో నిజం లేదన్నారు. కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 90రోజుల్లో ఇచ్చిన 5 హామీలలో 4 హామీలను అమలు చేసిందన్నారు. ఈ సమావేశంలో నేరేడుచర్ల, పాలకీడు మండలపార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డి, సుబ్బారావు, పాలకీడు ఎంపిపి భూక్యా గోపాల్, పాలకీడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాలో మోతీలాల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సప్పిడి నాగిరెడ్డి, ఉపాధ్యక్షులు బైరెడ్డి జితేందర్‌రెడ్డి, నియోజకవర్గ మహిళ కోఆర్డినేటర్ శకుంతలరెడ్డి, నేరేడుచర్ల కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, పైడిమర్రి రంగనాథ్, నాయకులు నరసింహారావు, రామాంజిగౌడ్, కట్ట రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీ కేవైసీ సద్వినియోగం చేసుకోవాలి: వంశీ



**ఆలేరు, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:** రేషన్‌కార్డు ఉండి కేవైసీ చేసుకొని వారు ఈ నెల 30 లోపు చేసుకోగలరని కామన్ సర్వీస్ సెంటర్ నిర్వాహకులు సద్వినియోగం చేసుకోవాలని పటేల్ వంశీరెడ్డి కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలేరులో గతంలో కొందరికి ఆయుష్మాన్ భారత్ చేయడం జరిగిందని సూచించారు. ఆయుష్మాన్ భారత్ ఇంట్లో ఎవరూ చేసుకోని వారికి కేవైసీ ఆరోగ్యశ్రీ కార్డు చేయడం జరుగుతుంది. 5 లక్షల ఉచిత వైద్య సదుపాయాలు పొందటానికి సద్వినియోగం చేసుకోగలరని మనవి. అభా కార్డు చేసుకున్న వారికి 5 లక్షల వైద్య సదుపాయాలు అందుతాయని వచ్చిన సమాచారాన్ని నమ్మువద్దు. చాలా మంది అదే భ్రమలో ఉన్నట్లు గుర్తించాలని కోరారు.

# మిర్యాలగూడకు చేరిన క్రీడా సామాగ్రి..పరిశీలించిన ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

*మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

మిర్యాలగూడ మండలంలోని 46 గ్రామపంచాయతీలకు పంపిణీ చేసేందుకు ప్రభుత్వం పంపిన క్రీడా సామాగ్రి మిర్యాలగూడ మండల పరిషత్ కార్యాలయానికి శుక్రవారం చేరుకుంది. గ్రామీణ క్రీడలను ప్రోత్సాహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గ్రామీణ క్రీడా పథకంలో భాగంగా ఇప్పటికే అయా గ్రామపంచాయతీల్లో క్రీడా ప్రాంగణాలు నిర్మించారు. క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, టెన్నికాయిట్ క్రీడా సామాగ్రి మండల పరిషత్ కార్యాలయానికి చేరుకోగా వాటిని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి పరిశీలించారు. ప్రతి కిట్టులోని సామాగ్రిని క్షుణంగా తనిఖీ చేశారు. అన్ని గ్రామపంచాయతీలోని క్రీడా ప్రాంగణాలకు



కేటాయించిన సామాగ్రిని అందజేయనున్నట్లు అమె తెలిపారు. అమె వెంట ఎంపిఓ వీరారెడ్డిలున్నారు.

# 2వ ఎఎన్ఎంల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, తమను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ 2వ ఎఎన్ఎంలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి 17వ రోజుకు చేరుకున్న సందర్భంగా మిర్యాలగూడ అర్డీఓ కార్యాలయం ఎదుట మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు సిపిఐ అనుబంధ ఎఐటియుసి, మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ఫ్లోర్‌లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బిఎల్అర్ మాట్లాడుతూ రెండో ఎఎన్ఎంలు 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్నారని, ఏళ్ల తరబడి చేస్తున్న వారి సేమలను ప్రభుత్వం గుర్తించి వెంటనే రెండవ ఎఎన్ఎంలుగా రెద్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. వారి అందోళనను పట్టించుకోకుండా ఎఎన్ఎం పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం సరైంది కాదన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు, ఎఐటియూసి జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సయీద్‌లు మాట్లాడుతూ 2వ ఎఎన్ఎంల న్యాయమైన సమస్యలను




ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో తమ కార్మిక సంఘం అధ్వర్యంలో అందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ దేశిడి శేఖర్‌రెడ్డి, నాయకులు కోట శ్రీనివాస్‌రావు, వెంకన్న, మాజీ ఎంపిటిసి నాగునాయక్, అబ్దుల్లా, శరత్, సిపిఐ పార్టీ కార్యదర్శి దీరావత్ లింగానాయక్, వలపట్ల వెంకన్న, ఎఎన్ఎం సభ్యులు సరళ, నిర్మల, సుమలత, మమత, సైదామ్మ, నజీరుద్దీన్, ఖాన్, శాంతా, నాగలక్ష్మి, అదిలక్ష్మి, రోజా, స్వప్న, నాగునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

*మిర్యాలగూడ క్రైం, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*

ప్రైవేట్ విద్యారంగాలను ప్రోత్సహిస్తూ పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని మిర్యాలగూడ మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ డబ్బీకార్ మల్లేష్ అన్నారు. శుక్రవారం స్థానిక పద్మశాలి భవనంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ 40వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే పాఠ్యాంశాలను, అంశాలను తొలగించి మతతత్వం నూరిపోసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారని అరోపించారు. విద్యాసంస్థల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్, రైతు సంఘం జిల్లా




అద్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, ఎండి అంజద్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయకార్యదర్శి కుర్రా సైదానాయక్, నాయకులు జగన్, వదూద్, సుమన్, వీరన్న, వంశీ, శ్రావణ్, చంటి, తరుణ్, రవి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ప్రతీ ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని తహసిల్దార్ గుగులోత్ దేశ్యా నాయక్ అన్నారు. శుక్రవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయము ప్రజాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు తప్పక ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకు గాను ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకొని ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అక్టోబర్ 1, 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు మక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలో ఎవరైనా అన్నాతమ్ముళ్లు, అక్కాచెల్లెళ్లు ఎవరు ఉన్నా వారికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయించాలన్నారు. ముందుగానే ఓటు హక్కు ఉన్న వారు ఓటరు జాబితాలో ఓటు ఉందా, లేదా అని చెక్ చేసుకోవాలన్నారు. నేను తప్పకు ఓటు వేస్తాను అనే కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రతీ ఒక్కరికి ఓటు హక్కుపై అవగాహన కలుగుతుందన్నారు. ఎలాంటి ప్రలోభాలాకు లొను కకుండా ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. అనంతరం ఓటు హక్కును సద్వినియోగం చేసుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. వివిధ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి శంఖారావం సభను విజయవంతం చేయాలి

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం మల్లగూడెంలో శుక్రవారం తెలంగాణ ప్రాంత రాష్ట్ర పద్మశాలి యువజన సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ సామల భాస్కర్ సెప్టెంబర్ 3వ తేదీన కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రాంగణం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం ఎల్‌బి నగర్ హైదరాబాద్‌లో జరగబబోయే పద్మశాలి రాజకీయ శంఖారావం బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరుతూ గోడ వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. పద్మశాలి శంఖారావం ఆహ్వాన పత్రికలను కుల బాంధవులందరికీ అందజేశారు. ఈ సందర్భంగా సామల భాస్కర్ మాట్లాడుతూ.. పద్మశాలి రాజకీయ శంఖారావ సభకు పద్మశాలి ప్రజాప్రతినిధులు, నాయకులు, యువకులు అధిక సంఖ్యలో తరలిరావాలని సెప్టెంబర్ 3వ తేదీన జరగబోయే ఛలో హైదరాబాద్ సరూర్ నగర్ స్టేడియంలో జరగబోయే పద్మశాలి శంఖారావం బహిరంగ సభకి ప్రతి ఒక్క ఇంటి నుండి ఇద్దరు చొప్పున తప్పకుండా సభకు హాజరు కావాలని, మన ఓటు మన సీటు మన వాటా కోసం మన పద్మశాలీలు ఐక్యంగా మన సత్తా చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో భీమనపల్లి కృష్ణయ్య, పెంట బాలరాజ్, భీమనపల్లి బాలయ్య, కొండ శివకుమార్, చక్రాల బాబు, భీమనపల్లి నర్సింలు, చక్రాల ఉపేందర్, భీమనపల్లి యాదగిరి, భీమనపల్లి ఆంజనేయులు, మాచర్ల ఆంజనేయులు, భీమనపల్లి కుమారస్వామి, భీమనపల్లి మనోహర్, పరుష లక్ష్మీనారాయణ, భీమనపల్లి స్వామి, కార్తీక్, రుత్విక్ పాల్గొన్నారు.



## మిర్యాలగూడ వార్త

# కులవృత్తుల రుణాలను వెంటనే విడుదల చేయాలి

*త్రిపురారం,1 సెప్టెంబర్,ప్రభాతవార్త:*



బిసి కేటగిరిలో కుల వృత్తులవారికి లక్ష రూపాయల రుణం మంజూరు అయిన లబ్దిదారులకు వెంటనే అందించాలని బిజెపి నాయకులు పొనుగోటి హరీష్ అన్నారు. ఈమేరకు శుక్రవారం ఎంపిడివో అలివేలు మంగమ్మకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కుల వృత్తులవారికి ప్రతి నెల 15వ తేదీన రుణాలు అందిస్తామన్న ప్రభుత్వం హామి నెరవేర్చడంలో విఫలం అయ్యిందన్నారు. వినతి పత్రం ఇచ్చినవారిలో నాయకులు రామకృష్ణ, శ్రీనివాస్, మహేష్, విజయ్, వెంకట్‌రెడ్డి, సోమయ్య, హుస్సేన్, నాగరాజు, కళ్యాణ్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ వినియోగంపై అవగాహన

*త్రిపురారం,1 సెప్టెంబర్,ప్రభాతవార్త:*




కేంద్ర ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల మేరకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ వినియోగంపై ఓటర్లకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూయ ఇన్‌స్పెక్టర్ గుండెబోయిన సైదులు యాదవ్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ ,వివిప్యాట్‌ల వినియోగంపై ఓటర్లలో అపోహలు తొలగించడంతోపాటు ఓటింగ్‌మిషన్‌లో వేసిన ఓటు ఎవరికి వేశారో గుర్తించేలా సంబంధిత ఓటర్ వివిప్యాట్‌ల ద్వారా సరి చూసుకోవచ్చన్నారు. మొబైల్ వ్యాన్ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ధనియాకుల లక్ష్మమ్మకు మండల ప్రెస్‌క్లబ్ నివాళులు



*పెన్‌పహాడ్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:*

మండల సీనియర్ జర్నలిస్ట్ ధనియాకుల వెంకటేశ్వర్లు మాతృమూర్తి నాగులపాటి అన్నారం మాజీ సర్పంచ్, స్వతంత్ర సమర యోధురాలు, సీపీఎం నాయకురాలు ధనియాకుల లక్ష్మమ్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందగా శుక్రవారం మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆమె భౌతికదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వగ్గు సోమన్న, సీనియర్ జర్నలిస్ట్ రమేస్, రాజబాబు, చలిగంటి పుల్లయ్య, వెంకటేశ్వర్లు, మచ్చ మహేస్, తుమ్మకొమ్మ సంజయ్, నన్నెపంగా నవీన్, మీసాల నాగయ్య, బొల్లికండ వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ఇంటింటికి మట్టి సేకరణ

వలిగొండ, ప్రభాతవార్త ::

భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో అమరుల సమస్మరణ అర్థం అమృత వాటిక నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని నిర్మిస్తున్న నా మట్టి నా దేశం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఇంటింటికి మట్టి సేకరణ కార్యక్రమాన్ని బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాచకొండ కృష్ణ, నాగెల్లి సుధాకర్‌గౌడ్, మారోజు అనిల్‌కుమార్, మైసొల్ల మత్స్యగిరి, బొల్ల సుదర్శన్, బచ్చు శ్రీనివాస్, బుంగమట్ల మహేష్, ఎర్రబోలు జంగయ్య, మైసొల్ల రామనర్సు, పిన్నంటి నరేందర్‌రెడ్డి, మైసొల్ల మత్యగిరి, కుంభం మహేష్, పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలి

మోటకొండూర్, ప్రభాతవార్త :

ప్రతి ఒక్కరూ సోదరభావంతో మెలగాలని సబ్ రిజిష్టర్ తహసిల్దార్ శాంతిలాల్ అన్నారు. మండల పరిధిలోని నాంచారిపేట గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా వారు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం తహసిల్దార్ మాట్లాడుతూ .. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం కలిగి ఉండాలని, కుల వివక్ష, అంటరానితనం అనేది ఉండకూడదని అందరూ సమానంగా సోదరభావంతో కలిసి మెలిసి ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పైళ్ళ వినోద సుధాకర్‌రెడ్డి, ఆర్.ఐ సునీల్‌కుమార్, ఉపసర్పంచ్, వార్డుమెంబర్లు, గ్రామస్తులు, పంచాయతీ కార్యదర్శి శ్రీను, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి



తుంగతుర్తి 01 ప్రభాతవార్త

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైందని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీవో వీరబ్రహ్మాచారి కోరారు. శుక్రవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఓటు హక్కు అవగాహనపై మండల కేంద్రంలో నిర్వహించిన బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు తప్పక ఓటరుగా తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఇందుకు గాను ప్రత్యేక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోని ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. అక్టోబర్ 1, 2023 వరకు 18 సంవత్సరాలు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. మీ ఇంటిలో ఎవరైన అన్నా తమ్ముళ్లు అక్కా చెల్లెల్లు ఎవరు ఉన్న వారికి 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరు జాబితాలో నమోదు చేయించాలన్నారు. ముందుగానే ఓటు హక్కు ఉన్నవారు ఓటరు జాబితాలో ఓటు ఉందా లేదా అని చెక్ చేసుకోవాలన్నారు. నేను తప్పక ఓటు వేస్తాను అనే కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరికి ఓటు హక్కుపై కలుగుతుందన్నారు. ఏలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రమణరెడ్డి, బ్రహ్మయ్య డిప్యూటి తహసీల్దార్ హరిచంద్రప్రసాద్, వివిధ మండలాల అధికారులు పాల్గొన్నారు.

## కందులకు భారీగా పలికిన ధర

తిరుమలగిరి 01 ప్రభాతవార్త



తిరుమలగిరి మార్కెట్ యార్డులో శుక్రవారం కందులకు రూ.10,363 ధర భారీగా పలకడంతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అతి తక్కువగా రూ.10,009 పలికింది. ఈ సంవత్సరంలో ఇంత ధర పలకడం ఇదే మొదటిసారి. మద్దతు ధరకు మించి ఇంత భారీ ధర రావడంతో రైతులు ముందు ముందు కూడా మార్కెట్‌లోనే ధాన్యాన్ని విక్రయించాలని అంటున్నారు.

## రోడ్డును ఆక్రమిస్తూ ఇంటి నిర్మాణం చేపడుతున్నారంటూ గ్రామస్తుల ఫిర్యాదు

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో మల్లయ్య అనే వ్యక్తి తన ఇంటి నిర్మాణం రోడ్డు స్థలాన్ని ఆక్రమిస్తూ చేపడుతున్నారంటూ గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యదర్శి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గురువారం వారు వివరాలు చెబుతూ వీరభద్ర స్వామి వారి ఆలయంకు వెళ్లే దారిలో కొంత భాగాన్ని ఆక్రమిస్తూ మల్లయ్య పిల్లర్ కోసం గుంతలు తీసి ఇంటి నిర్మాణం ప్రారంభించారని, ఈ విషయంపై అధికారులు వెంటనే విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. సర్పంచ్ ఎంపీటీసీలతోపాటు పోలీస్ స్టేషన్‌లో కూడా సమాచారం అందించినట్లు తెలిపారు.

## మృతిచెందిన బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రూ.30వేల ఆర్థిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం సింగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, నీస్వార్థ కార్యకర్త బత్తుల సత్యనారాయణ ఆకస్మాత్తుగా మరణించగా శుక్రవారం ఆ కుటుంబానికి రాజాపేట మండల బిఆర్ఎస్ కుటుంబ సభ్యులందరూ మనోధైర్యాన్ని చెప్పి రూ.30వేల ఆర్థిక సహాయం చేశారు. మండల నాయకులు అందరూ కలిసి అందజేశారు.

## అమృత పార్థిదేహానికి నివాళులు అర్పించిన నారాయణరెడ్డి

వలిగొండ, ప్రభాతవార్త :



భువనగిరి పట్టణానికి చెందిన మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుందారపు క్రిష్ణాచారి సతీమణి కుందారపు అమృత అకాల మరణం చెందగా విషయం తెలుసుకున్న బిజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణరెడ్డి క్రిష్ణాచారి నివాసానికి వెళ్ళి పరామర్శించారు. అమృతపార్థివదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నారాయణరెడ్డి వెంట కౌన్సిలర్ జనగాం కవిత నర్సింహాచారి, కుందారపు రాజాచారి, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట వార్త

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

మోటకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల మరణించిన కందుల వీరయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ వారి కుటుంబసభ్యులు, అతని కుమారులు ఐలయ్య, యాదగిరి, శ్రీనివాస్‌లను సర్పంచ్ చామకూర అమరేందర్‌రెడ్డి పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చొప్పరి మొగులయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షులు మహేష్, మండల నాయకులు శ్రీరామ్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కసావు రమేష్, ఏ.నరేష్, బాబాజీ, ఒరుగంటి నరేష్, కందుల ఆనందం, వీ.రామచంద్రు, కే.భిక్షపతి, కే.రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేపై అభిమానం పరిమళించే వేళ

మోత్కూరు, ప్రభాతవార్త :



మోత్కూరు మున్సిపాలిటీలో తుంగతుర్తి ఎమ్మెల్యే డా.గాధరి కిషోర్‌కుమార్‌ను మూడవ సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించి నందుకు సీఎం కేసిఆర్‌కు గాధరి కిషోర్‌కుమార్ వీరాభిమాని అయిన బీఆర్ఎస్‌కేవీ మోత్కూరు మున్సిపాలిటీ అధ్యక్షులు బందెల శ్రీను కృతజ్ఞతలు తెలుపుతూ ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ అధిక మెజార్టీతో గెలవాలని బుజిలా పురం లక్ష్మీనరసింహస్వామి కొండపైకి మోకాళ్ళపై నడుచుకుంటూ వెళ్ళి మొక్కు తీర్చుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు శ్రీనును అభినందించారు.

## రఘునాధపురంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో శుక్రవారం 14 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.1,00,116 చొప్పున దాదాపుగా రూ.14లక్షల విలువ చేసే కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. అంతేకాకుండా రాజాపేట మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించి దాదాపు 96 కళ్యాణ లక్ష్మీ చెక్కులను ఒకేసారి ప్రభుత్వం విడుదల చేయగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకి, ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మండల రెవెన్యూ అధికారి రమేష్, రఘునాధపురం గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం .. సీపీయం

**వలిగొండ, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల పరిష్కారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు మాటూరి బాలరాజు అన్నారు. శుక్రవారం మండలంలోని పహిల్వాన్‌పురం, టేకులదోమారం, దాసిరెడ్డిగూడెం, వర్కట్‌పెల్లి, సంగం గొల్లపెల్లి గ్రామాలలో సీపీయం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. కేంద్రంలో బిజేపీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి వాటిని విస్మరించారని, నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్య మానవుడి నడ్డి విరిచారని, నిరుద్యోగ సమస్యను పూర్తిగా మరిచారని, అనేక ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఎన్నో హామీలు



ఇచ్చినెరవేర్చకనే మళ్ళీ ఎన్నికల సమయం వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిర్పంగి స్వామి, చీరిక శ్రీశైలంరెడ్డి, కాల్కురి రామచందర్, జంగయ్య, రవీందర్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, నగేష్, స్వామి, కృష్ణ స్వామి, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులందరికి ఇవ్వాలి

**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :**

ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు, చేతివృత్తిదారులకు రూ.1లక్ష, బీసీ బంధు గృహలోక్ష్మి పథకాలను షరతులు లేకుండా అర్హులైన పేదలందరికి ఇవ్వాలని సీపీయం పార్టీ మండల కార్యదర్శి వేముల భిక్షం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సీపీయం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు అందడం లేదని, రాజకీయ నాయకుల జోక్యంతో పైరవీ కార్లకు, అన్ని విధాల ఆర్థికంగా ఉన్న, వారి అనుచరులే అవి కాజేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను నీరుగారుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల కోసం ప్రవేశపెట్టామని చెపుతున్న ప్రభుత్వం, పేదలకు అందించడంలో విఫలమైందని అన్నారు. ఇప్పటికైన ప్రభుత్వ సంక్షేమ పథకాలలో రాజకీయ జోక్యం నివారించి రాజకీయాలకు అతీతంగా సంబంధిత అధికారులతో, గ్రామాలలోని పేదలకు గుర్తించి గ్రామప్రజల సమక్షంలో గ్రామ సభలలో



ఎంపిక చేసి, ఎలాంటి షరతులు లేకుండా వారికి ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అందించాలని కోరారు. ఇండ్లు లేని నిరుపేదలు గ్రామాలలో అనేక మంది ప్రభుత్వం ప్రకటించిన, గృహలక్ష్మి పథకం కోసం ఎదురుచూస్తున్నారని, వారికి ఎలాంటి షరతులు లేకుండా అర్హులైన వారందరికి ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీయం పార్టీ టౌన్ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, మండల కమిటీ సభ్యులు రచ్చ గోవర్ధన్, తుమ్మల సత్యనారాయణరెడ్డి, ఎం.బీరయ్య, ఎం.మల్లయ్య, గవ్వల ఐలయ్య, కందారపు సోమయ్య, జీ.సైదులు, రాగిరి లింగయ్య, రంగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపురం రిజర్వాయర్ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ చెక్కులు పంపిణీ

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**

యాదగిరిగుట్ట మండలం లప్పానాయక్ తండా గ్రామంలో ప్రజల ఇండ్లు, ఇండ్ల స్థలాలు బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో కోల్పోయిన వారికి 238 మంది నిర్వాసితులకు సుమారు రూ.20 కోట్లు చెక్కులను ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఒక్కొక్కరికి రూ.7,61,000ల చొప్పున చెక్కుల పంపిణీని ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి చేతులమీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట పట్టణంలో లక్ష్మి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, గ్రామ సర్పంచ్ ధరావత్ బుచ్చి శంకర్‌నాయక్, ఎంపీటీసీ ఐలయ్య, ఇరిగేషన్



ఎస్ఈ శ్రీనివాస్, యాదగిరిగుట్ట తహసిల్దార్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌ను బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలి

**తుర్కపల్లి ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, రాష్ట్ర మీడియా కన్వీనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జెఎం ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమని, బూత్ స్థాయి నుంచి అనుబంధ సంఘాలను బలోపేతం చేస్తూ రాబోయే ఎన్నికల్లో కష్టపడాలని, బూత్ స్థాయి నుంచి కష్టపడ్డప్పుడే ఆలేరు నియోజకవర్గంలో పార్టీ జెండా ఎగురవేయగలుగుతామని, కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లాపని చేయాలన్నారు. కార్యకర్తలు గెలుపు కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎలగల



రాజయ్య, జిల్లా కాంగ్రెస్ జడ్పిటిసి ఫక్షరం అధ్యక్షులు కుడుదుల నగేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటు మధుసూదన్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోరెడ్డి జ్యోతి అయోధ్య రెడ్డి, ప్రధాన కార్యదర్శి చాడ భాస్కర్ రెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంటన ఎరుకల వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరూర్ యువజన కాంగ్రెస్ కమిటీఎన్నిక

**వలిగొండ, ప్రభాతవార్త ::**

వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో వలిగొండ జడ్పీటీసీ వాకిటి పద్మా అనంతరెడ్డి, యువజన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భువనగిరి నియోజకవర్గ ఇంచార్జ్ వెలిమినేటి సురేష్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ గ్రామశాఖ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా గడ్డల మల్లేష్, గ్రామశాఖ అధ్యక్షుడిగా రేఖ మచ్చగిరి, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎర్ర సాయిగౌడ్, ఉపాధ్యక్షులుగా మాటూరు సాయిగౌడ్, వాకిటి దీక్షిత్‌రెడ్డి, జినకల రాజు, కొల్లూరు వినోద్, జనరల్ సెక్రటరిగా పోలెపాక మహేష్, ననబాల నవీన్‌యాదవ్, జాయింట్ సెక్రటరి బుర్ర శ్రీకర్, కోశాధికారిగా బోగారం గణేష్‌లు ఎంపిక కాబడ్డారు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు



బుర్ర నరసింహాయాదవ్, గౌరవ అధ్యక్షులు వేముల ఎట్టయ్య, ఉపాధ్యక్షులు జినుకల మల్లేష్‌యాదవ్, బండారం మైపాల్‌రెడ్డి, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పరమేష్, కసిరబోయిన లింగయ్యయాదవ్, కసరబోయిన మచ్చగిరియాదవ్, బండారు చిన్న నరసింహారెడ్డి, చిలకమర్రి కనకాచారి, మేడుదల నరేష్‌యాదవ్, పందిరి సంపత్, కొడితల కరుణాకర్, చిలకమర్రి ఉపేందర్, పోలపాక నరసింహ, వేముల నరసింహ, పాల్గొన్నారు.




## గౌరవ వేతనం అందించేందుకు ముందుకు వచ్చిన ప్రైవేట పాఠశాల యాజమాన్యం

**మోత్కూరు, ప్రభాతవార్త :**



మోత్కూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కొండగడపలో స్కావెంజర్ కొరకు సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మోత్కూరు, డివైన్ గ్రేస్ ఇంటర్నేషనల్ స్కూల్ హైద్రాబాద్‌ల యాజమాన్యం నెలకు రూ.2వేలు అందించేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్‌లు పీ.మరియన్న, సీ.హెచ్.బాలరాజు, బారాస నాయకులు మర్రి అనిల్, పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం ఎం.శ్యామల, ఉపాధ్యాయులు గంధం శ్రీనివాసరావు, బీ.హనుమంతులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై సమీక్ష

**మోటకొండూర్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని సబ్ రిజిష్టర్ తహసిల్దార్ కార్యాలయంలో సబ్ రిజిష్టర్ శాంతిలాల్ శుక్రవారం బూత్ లెవెల్‌లో మండలంలోని రాజకీయ పార్టీల నాయకులతో అధికారులతో ఓటర్ల జాబితాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శాంతిలాల్ మాట్లాడుతూ .. కొత్త ఓటర్లను చేర్చేటప్పుడు ఓటర్ల పేర్లు తీసేటప్పుడు తగిన ఆధారాలతో తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సునీల్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎల్లంల సంజీవరెడ్డి, సుబ్రహ్మణ్యం, మల్లేష్, బీఎల్‌వోలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల స్వీపర్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు

**మోత్కూరు, ప్రభాతవార్త :**



ప్రాథమిక పాఠశాల మోత్కూరులో గత 40 సంవత్సరాలుగా పాఠశాల స్వీపర్‌గా పనిచేసిన దోర్ణం దశరథను పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సంద్భంగా మండల విద్యాధికారి వీపూరి శ్రీధర్ మాట్లాడుతూ .. దశరథ సమయపాలన పాటిస్తూ తన విధులను సక్రమంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.రవీందర్‌రెడ్డి, అరుణాదేవి, లలిత, సౌజన్య, దశరథ దంపతులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా ప్రభుత్వ విఫ్ సునీత

**మోటకొండూర్, ప్రభాతవార్త :**

బాధిత కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కాటపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు మరణించిన గంధమల్ల రేఖారాణి పార్థివ దేహానికి శుక్రవారం పూలమాల వేసి నివాళులర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మంత్రి రాజు, బాధిత కుటుంబసభ్యులు గ్రామ, ప్రముఖులు, పాల్గొన్నారు.

# నేరేడుచర్లలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

నేరేడుచర్లలోని శ్రీవిజయదుర్గ ఆలయంలో శ్రావణమాసం 3వ శుక్రవారం సందర్భంగా అమ్మవారిని శాకంబరిదేవిగా అలంకరించి సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. ఆలయ పూజారి మోలుగు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో శ్రీసప్తగిరి వెజిటబుల్ మర్చంట్స్ సహకారంతో అలంకరించిన శాకంబరీ దేవి భక్తులను ఆకట్టుకుంది. మహిళలు వేకువజాముననే పుణ్యస్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరించి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. శాకంబరి అలంకరణలో అమ్మవారిని దర్శించుకోవడం సామూహిక వ్రతాలలో మహిళలు పాల్గొనడంతో భక్తులతో ఆలయం కిటకిటలాడింది. భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటి పర్యవేక్షించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, ప్రదాన కార్యదర్శి కొణతం చినవెంకటరెడ్డి, కోశాధికారి నాగండ్ల శ్రీధర్, ఉపాధ్యక్షుడు కె.సూరిబాబు, కొణతం కృష్ణారెడ్డి, జనసేన నియోజకవర్గ ఇంచార్జ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

నేరేడుచర్ల పిఆర్‌టియు మండలశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, ప్రాధమిక పాఠశాలలో సెప్టెంబర్1న పెన్షన్ విద్రోహదినం సందర్భంగా భోజన విరామసమయంలో పిఆర్‌టియు ఆధ్వర్యంలో నల్లబా డ్జీలు ధరించి ఉపాధ్యాయులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిఆర్‌టియు మండల అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దుచేయాలని, పాత పెన్షన్ విధానాన్నిపునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా కార్యదర్శి కె.ప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల



ప్రధానోపాధా ్యయులు బట్టు మధు, ప్రాధమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట మాధవి, నాయకులు జె.శ్రీనివాస్, ఎం.సైదులు, జి.శ్రీదేవి, బి.స్వాతి, విజయ్, కుమార్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# రానున్న ఎన్నికలలో బిఆర్ఎస్ గెలుపు ఖాయం

మఠంపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీలో ఆయన పాల్గొని ప్రధాన రహదారిపై అంబేద ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున ్న ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ ఎక్కువ స్థానాల్లో గెలుపొంది కెసిఆర్ మూడవసారి ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. సంక్షేమ పథకాలు ప్రజలలోకి తీసుకుపోయి బిఆర్ఎస్ పార్టీ గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నియోజకవర్గంలో 4 సంవత్సరాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని, ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధిపథంలో నడిపించామని, గతంలో కంటే ఎక్కువ మెజార్టీతో గెలవడం ఖాయమని అన్నారు. అనంతరం ఎస్సీ కాలనీలో ఇటీవల బైక్ యాక్సిడెంట్‌లో గాయాలైన వ్యక్తిని



పరామర్శించారు. వైద్య ఖర్చులకు సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చేయిస్తానని భరోసా ఇచ్చారు. అనంతరం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార ్య క్రమంలో గ్రామ సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి, బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ ్య, వివిధ గ్రామాల సర ్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బేగంపేటలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండలం బేగంపేట గ్రామంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు శుక్రవారం లబ్ధిదారులకు అందజేశారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు తీసుకున్న నాగారం లక్ష్మి, నీళ్ల మాంకాళి మంజుల, అప్పగాన్ని రజిత, జామ చెట్టు లక్ష్మి, ఆకుల నాగమణి ఎమ్మెల్యే గొంగిడి సునీతకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి జెల్ల బిక్షపతి గౌడ్, సర్పంచి పంబ కరుణాకర్, ఎంపీటీసీ ల్యాగల శ్రీలత, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ భోగ హరినాధన, చిన్నం బాలస్వామి, ఆర్ఐఎస్ పి.రమేష్, కంప్యూటర్ ఆపరేటర్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ సీనియర్ నేత కృష్ణాచారికి సతి వియోగం

భువనగిరి ప్రభాతవార్త:



టీడీపీ సీనియర్ నేత మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భువనగిరి పార్లమెంట్ టీడీపీ ఇన్చార్జ్ కుందారపు కృష్ణాచారి సతీమణి అమృత మృతి చెందారు. ఆమె గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై గత రెండు రోజుల క్రితం హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ స్వర్గస్తులైయ్యారు. దహన సంస్కరణలకై భువనగిరిలోని వారి స్వగృహానికి తీసుకురాగ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి విచ్చేసి ఆమె పార్ధివ శరీరంపై పూలమాలలు వేసి నివాళులు ంఅర్పించారు. కృష్ణచారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఏవి కిరణ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తంగెళ్లపల్లి రవికుమార్, స్వర్ణకార సంఘం జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారి, విశ్వకర్మ సంఘ సొసైటీ సభ్యులు కేమోజు అంజయ్య చారి, సొల్లేటి గోవర్ధన చారి, వెల్దుర్తి రఘునాధ్, వడ్రంగి సహకార సంఘ అధ్యక్షులు వెంకటాచారి, కౌన్సిలర్ కవిత నర్సింహాచారి తదితరులు పరామర్శించారు.




# ఘనంగా కెసి.గుప్త జయంతి వేడుకలు

నేరేడుచర్లటౌన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త



వాసవిక్లబ్ వ్యవస్థాపకుడు కెసి.గుప్త జయంతి వేడుకలను వాసవి క్లబ్, వనితాక్లబ్ ఆధ్వర్యంలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. కెసి.గుప్త చిత్రపటానికి పూలవ రాలలువేసి ఘనంగా నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వాసవి, వనితాక్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత కోటేశ్వరరావులు మాట్లాడుతూ కల్వకుంట్ల చంద్రశేఖర్ గుప్త సేవకు మారుపేరుగా నిలిచి సేవయే పరమావధిగా భావిస్తూ వాసవి క్లబ్‌ను స్థాపించిన వ్యక్తి అని ఆయన జయంతి సందర్భంగా నేటి నుండి ఈనెల 7వ తేదివరకు సేవా వారోత్స వాలు నిర్వహిస్తున్నట్లు ప్రారంభం రోజునేడు కెసిజిఎఫ్ దాతల సన్మానం, రెండవరోజుతల్లిదండ్రులకు పాదపూజ, మాతృవందన కార్యక్రమం, 3వరోజు అనాధాశ్రమంలో సేవలు, 4వరోజు ప్రభుత్వకళాశాలలో శిక్షణ తరగతులు నిర్వహించడం, 5వరోజు ఉపాధ్యాయులకు సన్మానం, 6వరోజు విలేకరుల సన్మానం, కృష్ణాష్టమి సందర్భంగా గోసేవ, 7వరోజు అన్నదాన వితరణ సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అనంతరం కెసిజిఎఫ్ దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ గరిణె అరుణ, వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి గజ్జల కోటేశ్వరరావు, వనితా క్లబ్ కోశాధికారి ఈగ భాగ ్యలక్ష్మి, మాజీ అధ ్యక్షులు ఊట్కూరి నటరాజు, మురారిశెట్టి రమేష్, వాసవిక్ల బ్ సభ్యులు నీల శ్రీనివాస్, తడకమళ్ల పరమేశం, చిత్రసూరి సత్యనారాయణ, బొగ్గారపు సతీష్, గందె రామకృష్ణ తదితరులున్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చ కులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మోహన్‌సాయిని ఆదర్శంగా తీసుకోవాలి

హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబర్ 1 ప్రభాతవార్త

పట్టణంలోని ఎండిఆర్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న ఆకుల మోహన్‌సాయి ఆనలాగ్ ఆస్ట్రోనాట్‌లో శిక్షణ పొంది ఇటీవల విజయవంతమైన చంద్ర యాన్ 3 టీంలో మన ప్రాంతవాడిగా ఉండటం ఎంతో గర ్వంగా ఉందని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని ఎండిఆర్ విదా ్యసంస్థల చైర్మన్ మేరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎండిఆర్ ఉన్నత పాఠశాలలో మోహన్‌సాయికి అభినందన సభ ఏర్పాటు చేసి ఆయనను ఘనంగా శాలువా, షీల్డ్‌తో సత్కరించారు. ఈ సందర్భంగా దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాసంస్థలు స్థాపించి 40 సంవత్సరాలకాలంలో ఎంతో మంది విద్యార్థులను వివిధస్థాయిల్లో తీర్చిదిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నలబోలు భూపాల్‌రెడ్డి, ఏవో పింగళి నర్సిరెడ్డి, మోహన్‌సాయి తల్లిదండ్రులు నాగజో ్యతి, శ్రీనివాస్, రామకృష్ణ, ఆకుల రాము, పాఠశాల ఉపాధ్యాయులు, విదా ్యర్థులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కిషోర్‌పై తప్పుడు ప్రకటనలు చేస్తే ఖబర్దార్

***తుంగతుర్తి 01 ప్రభాతవార్త***

నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే కిషోర్‌పై బిజెపి నాయకులు తప్పుడు ప్రకటనలు చేస్తే ఖబర్దార్ అని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో సిఎం కెసిఆర్ మూడోసారి ఎమ్మెల్యే కిషోర్‌కు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినందుకు గాను గ్రామపంచాయతీకి రూ.10 లక్షల నిధులు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం రూ.5,400 కోట్లకు పైగా వెచ్చించి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఎమ్మెల్యే కిషోర్‌కు దక్కిందన్నారు. నియోజకవర్గ కేంద్రంలో వంద పడకల ఆసుపత్రిగా మారనున్నట్లు తెలిపారు. దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం దళిత బంధు పథకాన్ని రాజకీయాలకు అతీతంగా అందించడం జరిగినట్లు తెలిపారు. నిరుపేదల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి పథకం, గృహలక్ష్మి, బిసి బంధుతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికి లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగలేదంటూ ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను మానుకోవాలని లేని యెడల ప్రజలు తగిన



బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నిన రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మూడోసారి హ్యాట్రిక్ విజయం ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్‌దేనని అన్నారు. కార్యకర్తలు గ్రామాల్లో ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, వైస్ ఎంపిపి శ్రీశైలం యాదవ్, మండల రైతు బంధు కో ఆర్డినేటర్ దొంగరి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రమేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, వెంకటనారాయణగౌడ్, వెంకటేశ్వర్లు, సత్యనారాయణగౌడ్, యాదగిరి, భిక్షం, పరమేష్, సాయిలు, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలి

***తుంగతుర్తి 01 ప్రభాతవార్త***

విద్యార్థులు చదువుతో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలని మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఫౌండేషన్ అధ్యక్షులు న్యాయవాది ఎం.డి.ఖాలేద్ అహ్మద్, మాజీ ఎంపిపి తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మైనారిటీ బాలుర జూనియర్ కళాశాలలో ఇండియన్ నేషనల్ ఆర్మీ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. నాడు దేశ స్వాతంత్రం కోసం ఎందరో వీరులు అమరులయ్యారని అన్నారు. బ్రిటిష్ కబంధ హస్తాల నుండి భారతదేశానికి విముక్తి చేయడం కోసం ఆనాడే 1942 సెప్టెంబర్ 1న ఇండియా నేషనల్ ఆర్మీ ఏర్పడి బ్రిటిష్ వారితో పోరాటం చేసిందని అన్నారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకోని ప్రయత్నం చేస్తూ ముందుకు సాగితే సాధించలేనిది ఏది లేదన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఒక శాస్త్రవేత్తతో ఒక ఇంజనీరుగా, సైనికుడిగా, ఒక డాక్టర్‌గా తయారై దేశం తరఫున దేశ సేవ చేసేందుకు ముందుండాలని అన్నారు. విద్యార్థులు చదువును ఇష్టపడి కష్టపడి చదివితే ప్రయోజకులుగా




మారుతారని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు దేశభక్తిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు నసీరుద్దీన్, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ నాయకులు నసీర్, అధ్యాపకులు అబ్దుల్ ముజీబ్, నసీర్, ఫిరోజ్ ఖాన్, బాలా సాహెబ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

# క్రీడలు దేహ ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి తోడ్పడుతాయి

***తుంగతుర్తి 01 ప్రభాతవార్త***

క్రీడలు దేహ ధారుడ్యంతో పాటు మానసిక ఉల్లాసానికి పాటు పడతాయని ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బాలుర గురుకుల పాఠశాలలో మండల స్థాయి పాఠశాల క్రీడా పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఈ పోటీల్లో మండలంలోని అన్ని పాఠశాలల బాల బాలికలు పాల్గొనడం హర్షించదాయకమన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. రెండు రోజుల పాటు నిర్వహించబోయే ఈ పోటీల్లో అన్ని రకాల క్రీడా పోటీలు నిర్వహించడం సంతోషదాయకమన్నారు. ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి



బోయిని లింగయ్య, పాఠశాల ప్రిన్సిపల్, కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు యాకయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు సుభాషిని, కలమ్మ, శ్రీనివాస్, జ్యోతి, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిషోర్ చేసిన శూన్యం

***తుంగతుర్తి 01 ప్రభాతవార్త***

నియోజకవర్గంలో ఎమ్మెల్యే కిషోర్ చేసిన అభివృద్ధి శూన్యమని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బిజెపి నాయకులు తలపెట్టిన బిజెపి దీక్షను పోలీసులు భగ్నం చేశారు. పోలీసులు బిజెపి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ నియోజకవర్గంలో అధికార బిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్రమాలకు పాల్పడుతున్నారని ఎక్కడ ప్రభుత్వ భూమి కనబడితే భూ కబ్జాలు, రైతులు వ్యవసాయం చేసుకుంటున్న వారి భూమిని కూడా లాక్కోని హత్యలు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో ఇసుక మాఫీయాతో భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఇటీవల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మార్చామని ప్రకటనలు చేస్తున్నారే తప్ప అందులో కనీస మౌలిక వసతులు కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. నియోజకవర్గంలో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారాయని తన చివరి రక్తపు బొట్టు వరకు ప్రజల పక్షాన పోరాడుతానని అన్నారు. నియోజకవర్గ ప్రజలందరికి బిజెపి పార్టీ అండగా ఉంటుందని తాము శాంతియుతంగా నిరసన దీక్ష చేపడుతుంటే పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్యే కిషోర్ హయాంలో భూ కబ్జాలు, హత్యలు, దౌర్జన్యాలు, అక్రమాలే తప్ప అభివృద్ధి ఏమి లేదన్నారు.



**తుంగతుర్తిలో ఉద్రిక్త వాతావరణం : భారీగా మోహరించిన పోలీసులు**

తాము ఎట్టి పరిస్థితుల్లోను దీక్ష చేపట్టే తీరుతామని అంటూ బిజెపి నేతలు ఒకవైపు మరోపక్క అధికార బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన ర్యాలీ పోలీసులను ముచ్చెమటలు పట్టించాయి. దీంతో బిజెపి బిఆర్ఎస్ అనుకూల వ్యతిరేక నినాదాలతో తుంగతుర్తి పట్టణం మారు మ్రోగింది. దీంతో ఏమి జరుగుతుందో అనే సందేహాలు నెలకొంది. పోలీసులు భారీ ఎత్తున మోహరించి ఏలాంటి సంఘటనలు జరగకుండా శాంతి భద్రతలను పర్యవేక్షించారు. శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్‌కు వ్యతిరేకంగా బిజెపి నేతలు స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద దీక్ష చేపట్టారు.. ఒకవైపు బిజెపి నినాదాలు మరోవైపు బిఆర్ఎస్ చేపట్టిన ర్యాలీ చౌరస్తాకు చేరుకోవడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి.

## తుంగతుర్తి




# గ్రామ సమస్యలపై అవగాహన: సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినీలు

***పెన్‌పహాడ్, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:***



మండలంలోని దూపహాడ్ గ్రామంలో సామాజిక విజ్ఞాన కళాశాల విద్యార్థినీలు గ్రామ సమస్యలపై నాటక రూపంలో గ్రామస్థులక అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా మధ్యపానం వల్ల జరిగే నష్టాల గురించి తెలియజేశారు. మధ్యపానం వల్ల ఆరోగ్యం దెబ్బ తినడమే కాకుండా ప్రాణ నష్టం కూడా ఎక్కువగా ఉంటుందని తెలిపారు. మద్యపానం వల్ల ఎంతో మంది వాళ్ల ఆత్మీయులను కోల్పోతున్నారని ఎన్నో కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కులను కోల్పోతారని, మద్యపానాన్ని అరి కట్టడం ఎంతో అవసరం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీలు దీపిక రెడ్డి, శివాని, భాగ్యశ్రీ, శార్వాణి, పుష్ప, వైష్ణవి, దివ్య, మానోజ్ఞా, శ్వేత, గ్రామప్రజలు ఆర్తి శ్రీనివాస్, విజయలక్ష్మీ, కవిత, రమనర్సమ్మ, రవీందర్, జానకమ్మ, సుజాత, రూప, అర్చన తదితరులు పాల్గొన్నారు.

# ఆట పరికరాల వితరణ

***మోతె, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:***



మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలకు రత్నసూర్య కుటుంబం ట్రస్ట్ హైదరాబాద్ వారు శుక్రవారం ఆట వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ యం. అలివేలు, ప్రధానోపాధ్యాయులు తిరుమలరెడ్డి మాట్లాడుతూ రత్నసూర్య కుటుంబం ట్రస్ట్ వారు రూ. 60 వేల విలువగల ఆటల పరికరాలను పాఠశాలకు వితరణగా ఇవ్వడం అభినందనీయం అన్నారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ గురజాల స్వరూప, ఉపాధ్యాయురాలు కృష్ణవేణి, మహిళా సంఘం సభ్యులు శోభారాణి, కవిత, విజయ, సరిత, వెంకటరమణ, కొండలు తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఒగ్గు సైదులు

***మోతె, సెప్టెంబర్ 1, ప్రభాతవార్త:***

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అద్యక్షులు ఒగ్గు సైదులు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిల్‌ను వెంటనే



ఇవ్వాలని, కార్డు ఉన్న ప్రతి కార్మికునికి ఇంటి నిర్మాణం కోసం 10 లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించాలని అన్నారు. 60 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికుడికి 5,000 వేల పిన్షన్ మంజూరు చేయాలని కోరారు. సెప్టెంబర్ 5న హైదరాబాద్‌లోని లేబర్ కార్యాలయం ముందు ధర్నాకి కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఉపేందర్, గౌరవ సలహాదారు నార్ల రంగయ్య, సహాయ కార్యదర్శి అంజి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం 26వేలు ఇవ్వాలి

**....సిఐటియు**

*చండూరురూరల్,1సెప్టెంబర్,ప్రభాతవార్త:*
అంగన్వాడీ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26వేల రూపాయలుగా నిర్ణయించి అమలు చేయాలని చండూరు సిఐటియు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అన్నారు. శుక్రవారం అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చండూరు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న టిఏ, డిఏ ఇంక్రిమెంట్, ఇన్చార్జ్ అలవెన్స్ చెల్లించాలని, ఉద్యోగులకు గ్రాట్యుటి చెల్లించాలని అన్నారు. అదేవిదంగా వేసవి సెలవులు ఇవ్వాలని అన్నారు. ఉద్యోగభద్రత, ప్రమాద భీమా 5లక్షలు, పెన్షన్ తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించని ఎడల ఈ నెల 11నుండి రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



అంగ న్వాడీ యూనియన్ నాయకులు కేదారి, నాగమణి, ఆర్.సునీత, నిర్మల, శోభ, సత్తమ్మ, జగదీశ్వరి, మంగమ్మ, జ్యోతి ,పద్మ, టి.రమణ, తారక, పార్వతమ్మ, అనంతలక్ష్మి, ఉష, భాగ్యలక్ష్మి, సుహాసిని, నాగలొఇ్మ, కమలమ్మ, శివలీల, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద యువకుడికి ల్యాప్‌టాప్ అందజేసిన

**..ఈదుల కిరణ్‌ముదిరాజ్**

*చండూరు,1సెప్టెంబర్,ప్రభాతవార్త:*
మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన యలవర్తి మహేష్ అనే యువకుడికి చిన్న తనంలోనే తండ్రి చనిపోవడం, తన అక్కకు వినికిడిలోపం కావడంతో తల్లి కూలిపనిచేసి కుటుంబాన్ని పోషిస్తుండగా, ఆర్థిక ఇబ్బందులతో చదువు మధ్యలో ఆపేశాడు. తన తల్లికి చేదోడుగావాదోడుగా ఉండాలని పని కోసం చూస్తూ ఉన్నాడు. ఈ క్రమంలో మహేష్ ఫోన్‌లో ఎడిటింగ్ నేర్చుకున్నాడు. కానీ ఎడిటింగ్ చేయడానికి ఫోన్ సపోర్టు చేయకపోవడంతో లాప్‌టాప్ కొనే ఆర్థిఖ స్థోమతలేక దాతల కోసం చూస్తున్నాడు. ఈ క్రమంలో అదే గ్రామానికి చెందిన కూరపాటి పరమేష్ తన మిత్రుడైన ప్రతిభ మ్యూజిక్ సీఈవో, నారాయణపురం మండలం పుట్టపాక గ్రామానికి చెందిన ఈదుల కిరణ్‌కు విషయం తెలిపగా, ఆయన వెంటనే స్పందించి తన దగ్గర ఉన్న 20వేల రూపాయల విలువ చేసే లాప్‌టాప్‌ను యలమర్తి మహేష్‌కు



శుక్రవారం అందజేశారు. లాప్‌టాప్ఇచ్చి తన కుటుంబాన్ని ఆదుకున్న ఈదుల కిరణ్‌ముదిరాజ్‌కి రుణపడి ఉంటానని, ఇందుకు సహకరించిన కూరపాటి పరమేష్, నవీన్‌లకు మహేష్ ధన్యవాదాలు తెలిపారు.

# అభివృద్ధి సంక్షేమాలే రెండు కళ్లుగా కెసిఆర్ పాలన

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

*చింతపల్లి,1సెప్టెంబర్,ప్రభాతవార్త :*
అభివృద్ధి సంక్షేమాలే రెండు కళ్లుగా కెసిఆర్ పాలన సాగిస్తున్నారని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండల కేంద్రంలో నిర్మించి డబల్ బెడ్రూం 25 ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.



అనంతరం లబ్దిదారులకు పట్టాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మగౌరవ లోగిళ్ల మన డబల్ బెడ్రూం ఇందు అని, ప్రభుత్వమే సొంతంగా నిర్మించి లబ్దిదారులకు అప్పగిస్తుందన్నారు. గత ప్రభుత్వాలు ఇరుకు గదలు, ఇబ్బందులతో అరకొర వసతులతో ఇచ్చిన ఇండ్లు కాకుండా సిఎం కెసిఆర్ తెలంగాణలోని నిరుపేదల ఆత్మగౌరవానికి ప్రతీకగా ఉండే విదంగా డబల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి, రైతుబంధు అధ్య క్షులు ఉజ్జిని విద్య సాగర్‌రావు, చింతపలి మండల బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు దొంతం చంద్ర శేఖర్‌రెడ్డి, మాజి మండల పార్టీ అధ్యక్షుడు నట్వ గిరి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు గున్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎంపిటిసిలు ఎల్లంకి వరలక్ష్మి అశోక్, సదానందం, కోప్షన్ మెంబర్ జాంగీర్, ప్రధాన కార్యదర్శి వింజమూరి రవి, మండల బిసి సెల్ అధ్యక్షులు అండేకార్ అశోక్, ఎల్లంకి అశోక్, సిమర్ల కృష్ణ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభను చూపాలి

*వేములపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*



విద్యార్థులు విద్యతోపాటుగా క్రీడల్లో ప్రతిభను చాటాలని వేములపల్లి ఎంపిపి పుట్టల సునీతకృపయ్య జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మవెంకటయ్యలు అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి క్రీడల పోటీలకు సెలక్షన్ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా వాలీబాల్ క్రీడను వేములపల్లి జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మవెంకటయ్య ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపిపి గోవర్ధన్‌శశిధర్ రెడ్డి, స్థానిక గ్రామపంచాయితీ సర్పంచ్ చిర్ర మల్లయ్య యాదవ్, మండల విద్యాధికారి బాలాజీనాయక్, ఉపాధ్యాయులు అరుణ, మహ్మద్ ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలకు ఫర్నిచర్ అందజేత

*చౌటుప్పల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*
చౌటుప్పల్ మున్సిపాలిటీలోని 17వ వార్డులోని అంగన్‌వాడి కేంద్రానికి స్థానిక కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ ఆధ్వర్యంలో మాజీ వార్డు సభ్యురాలు గోపగోని సుజాత జ్ఞాపకార్థం సమకూర్చిన ఫర్నిచర్, ఆట వస్తువులను శుక్రవారం అందజేశారు. కార క్రమంలో డివైఎఫ్ఐ మున్సిపల్ కమిటీ కార్యదర్శి ఎండి.ఖయ్యూం పాషా, నాయకులు వెల్తురి జంగయ్య, గంట శంకర్‌రెడ్డి, ఎండి.ఖాసీం, కుటుంబ సభ్యులు గోపగోని సౌమ్య, ఎండి.అమీనా, అశోభారాణి, అంగన్‌వాడి టీచర్ కాసోజు సుజాత, ఎఎన్ఎం పద్మ, ఆశా వర్కర్ అనిత, కాలనీ వాసులు తదితరులున్నారు.






## విద్యుత్ డివిజన్ డీఈగా సిహెచ్ విద్యాసాగర్ బాధ్యతల స్వీకరణ

*కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త*



కొండమల్లేపల్లి విద్యుత్ డివిజన్ డిఈగా సిహెచ్ విద్యాసాగర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిఈగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ సిరిసిల్ల జిల్లాకు బదిలీకాగా ఆయన స్థానంలో హైదరాబాద్ కార్పోరేట్ కార్యాలయం నుంచి సిహెచ్ విద్యాసాగర్ ఇక్కడికి వచ్చారు. నూతన డిఈకి కార్యాలయ సిబ్బంది, విద్యుత్ కాంట్రాక్టర్ల సంఘం నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా డిఈ మాట్లాడుతూ డివిజన్‌లో గల అన్ని వర్గాల ప్రజలకు, వ్యాపారులకు నాణ్యమైన విద్యుత్ సేవలందించడానికి సిబ్బంది సహకారంతో కృషి చేస్తానని తెలిపారు. కాంట్రాక్టర్ల సంఘం రాష్ట్ర నాయకుడు మాజిద్, డివిజన్ అధ్యక్షుడు టి.కనకాచారి, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర లైసెన్సింగ్ బోర్డు మెంబర్ ఎం.పర్వతాలు, గాజుల శ్రీను, పాండు, సంతోష్ గంగాధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎదుర్ల రాములమ్మ మృతి బాధాకరం

**...ఎమ్మెల్యే రవీంద్రకుమార్**



*చందంపేట,1సెప్టెంబర్,ప్రభాతవార్త:*
చందంపేట మండలం ముడుదండ్ల గ్రామానికి చెందిన ఎదుర్ల రాములమ్మ మృతి బాధాకరం అని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం ఆ గ్రామంలో రాములమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాములమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన వెంట రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, మాజి ఎంపిపి ఏర్పుల గోవింద్ యాదవ్, చందంపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు యాసాని రాజవర్ధన్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల మునయన,, గోసుల అనంతగిరి, జక్కుల జంగయన, అన్నేపాక నిరంజన్, దామెర శ్రీను, అనిల్, మల్లారెడ్డి, శ్రీను, తదితరులు ఉన్నారు.

## పరామర్శ...

*వేములవాడటౌన్, ప్రభాతవార్త :*
వేములవాడ పట్టణంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన దైత మణెమ్మ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఆయన వెంట కౌన్సిలర్ నరాల శేఖర్, మారం మహేష్ తదితరులు ఉన్నారు.

# ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటర్ ప్రత్యేక క్యాంపు ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి**



**భువనగిరి ప్రభాతవార్త:** 18 సంవత్సరాలు నిండిన వారు, అక్టోబర్ 1, 2023 నాటికి 18 సంవత్సరాలు నిండబోయే వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని, జిల్లాలో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేయడం జరుగుతుందని, దీనిని వినియోగించుకొని ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేస్తున్నామని, బూత్ స్థాయి అధికారులు ప్రత్యేక క్యాంప్ నిర్వహించే సమయంలో సంబంధిత పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబాటులో ఉంటారని, ప్రజలు ప్రత్యేక క్యాంపులను సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ తమ పేర్లు ఓటరు జాబితాలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అన్నారు. జిల్లాలోని ఓటర్లు స్థానిక బూత్ స్థాయి అధికారి వద్ద ఉన్న ఓటరు జాబితాలో పేరు చెక్ చేసుకోవాలని, అలాగే ఆన్లైన్ వెబ్‌సైట్, ఓటర్స్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా ఓటరు జాబితా పేరు సరి చూసుకొని, పేరు లేని పక్షంలో ఫారం 6 నింపి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని, ఓటరు వివరాలలో సరవణలు అవసరమైతే ఫారం 8 నింపి సవరణలు చేసుకోవచ్చని తెలిపారు. బూత్ లెవల్ అధికారులు పోలింగ్ కేంద్రాలలో ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా బూత్ లెవల్ అధికారులు ప్రస్తుతం ఉన్న ఓటర్ల జాబితా, అలాగే కొత్తగా నమోదైన పేర్లను చదివి వినిపించాలని ఆదేశించారు. ఏఈఆర్‌ఓలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించాలని సూచించారు. 18 సంవత్సరాలు నిండిన వారు, అక్టోబర్ 1, 2023 నాటికి 18 నిండడబోయేవారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆయన ప్రకటనలో కోరారు.

# సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలపై జిల్లా స్థాయి సమీక్ష





**భువనగిరి ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలు అభివృద్ధి పథకాలపై జిల్లా స్థాఇ సమీక్ష, ఉపాధి హామీ పథకం, తెలంగాణకు హరితహారం, నూతన పంచాయతీ భవనాల నిర్మాణం, ఆసరా పెన్షన్‌లపై అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలుచే జిల్లా స్థాయి సమీక్ష సమావేశం శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణకు హరితహారంలో భాగంగా జిల్లాకు నిర్దేశించబడిన లక్ష్యాన్ని త్వరితగతిన పూర్తి చేయాలి. అందరూ మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మండల పరిధిలోని ఇతర శాఖల సమన్వయంతో ఈత మొక్కలు, నీటి పారుదల శాఖ భూములు, ప్రభుత్వ భూములు, ముఖ్యంగా అన్ని పంచాయతీరాజ్, రోడ్డు భవనాల శాఖ రోడ్ల వెంబడి మొక్కలు నాటాలి. గ్రామంలోని అన్ని కాలనీలలో మొక్కలు నాటాలని, జిల్లాలో గ్రీన్ కవరేజ్ పెరిగే విధంగా తగు చర్యలు చేపట్టాలని సూచించారు. హరితహారంలో నాటిన మొక్కలన్నింటికీ వాచర్లను ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా నీరు పోసి పంచాయత్ రాజ్ చట్టం ప్రకారం మొక్కలు అన్ని బ్రతికే



విధంగా చూడాలని, ఏ గ్రామంలో అయితే ట్యాంకర్ చెల్లింపులు ఎక్కువగా ఉన్నాయో ఆ గ్రామము, మండలం హరితహారంలో భాగా పని చేసినట్టుగా గుర్తిస్తామని అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు వీరారెడ్డి తెలిపారు. జిల్లాలో 2115 ఎకరాలోల పండ్లతోటలు పెంచుటకు లక్ష్యం నిర్దేశించబడిందని, ఇందులో ఇప్పటివరకు 1152 ఎకరాలలో రైతులను గుర్తించారు. మిగతా 962 ఎకరాలలో ఒక వారంలోగా గుర్తించాలని ఎంపీడీఓలను, ఏపీఓలను ఆదేశించారు. జిల్లాలోని అన్ని వైకుంఠధామాలు, చెత్త వేరు చేయు కేంద్రాలలో బయో ఫెన్సింగ్ మొక్కల ద్వారా జీవకంచెలను ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలోని అన్ని వైకుంఠధామాలకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేయుటకు మండల పంచాయతీ అధికారి సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని పనులు త్వరితగతిన పూర్తి చేయాలి. జిల్లాలో నూతనంగా మంజూరైన గ్రామపంచాయతీలకు రెవెన్యూ శాఖతో కలిసి స్థలాలను గుర్తించి నిర్మాణాలు చేపట్టాలని, ఇప్పటివరకు ఉపాధి హామీ పథకం ద్వారా 105, ఎస్‌టీ ఎస్‌డీఎఫ్ ద్వారా 24 ఆర్‌జీపీఎస్‌ఏ ద్వారా 5, రర్బన్ ద్వాఆర భవనాలకు నిధులు కేటాయించబడ్డాయని, అన్ని గ్రామ పంచాయతీలలో పన్నుల వసూలు లక్ష్యానికి అనుగుణంగా పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ పథకంలో సగటును ప్రతి గ్రామంలో 20 మంది కూలీలకు పనులు కల్పిస్తూ హరితహారంలో మొక్కలు నాటాలని, కనీస వేతనం పెరిగే విధంగా క్షేత్ర సహాయకులు, సాంకేతిక సహాయకులు తగు చర్యలు తీసుకోవాలని, పనిచేసిన కూలీలందరికీ పేస్లిప్పులు అందించాలి. ఎన్‌ఎంఎంఎస్ ద్వారా 100% హాజరు ఉండే విదంగా చూడాలని, ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కూలీలకు ఆధార్ ఆధారిత వేతన చెల్లింపులు చేయుటకు గాను అందరూ కూలీల ఆధార్ కార్డును అనుసంధానం చేయాలని, జిల్లాలో మండలానికి ఐదు చొప్పున 85 బృహత్ పల్లె ప్రకృతి వనాలకు గాను ఇప్పటివరకు 52 పూర్తయినవి, మిగతా 33 వారంలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధ్ధ అధికారి నాగిరెడ్డి, డిపిఓ సునంద తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు దేశభక్తిని కలిగివుండాలి : బిజెపి కేరళ రాష్ట్ర ఇన్‌చార్జి గోలి





**కట్టంగూర్, ప్రభాతవార్త :** నా భూమి...నాదేశం మేరీ మాటి మేరా దేశ్ ఈ కార్యక్రమంలో భాగంగా కట్టంగూర్ మండలము పరడలోని హనుమాన్ గుడి స్థలంలో మట్టిని సేకరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు, కేరళ రాష్ట్ర ఇన్‌చార్జి గోలి మధుసూదన్‌రెడ్డి విచ్చేసి మాట్లాడుతూ మనం పుట్టిన ఈ నేలను మట్టికి నమస్సులు తెలియజేస్తూ ఈమట్టిలో పుట్టిన వీరులకు వందనం సమర్పణ భావంతో దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులను స్మరించుకునే విధంగా దేశ రాజధానిలో అమృత వాటిక స్మారక స్థూప నిర్మాణానికై భారత ప్రధాని నరేంద్రమోడి పిలుపుమేరకు పార్టీలకతీతంగా దేశభక్తులు అందరూ కూడా ప్రతి గ్రామంనుంచి మట్టి సేకరణ జరుగుతుందని, తాను పుట్టిన ఈ నెల నన్ను కన్న ఈ దేశం మన మట్టికి నమస్సులు మన వీరులకు వందనాలు అనే నినాదంతో ముందుకు సాగాలన్నారు. భారత ప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హోంమంత్రి అమీషా, కేంద్ర పర్యాటక శాఖమంత్రి జి.కిషన్‌రెడ్డి నిర్వహించే ఈ కార్యక్రమం దేశ ప్రజలందరికీ జాతీయ భావం కల్పించే విధంగా దోహదం చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు తమవంతు తమ ఇంటి నుండి చిటికెడు మట్టిని అందించి ఈ మహోత్సవాలమైనటువంటి కార్యక్రమాము లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు మండల వెంకన్న, పసుల సైదులు, పాదూరి వెంకట్‌ఎడ్డి, పులకరం శంకర్, కత్తుల హనుమంతు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో 70 అసెంబ్లీ స్థానాలు గెలుస్తాం.. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**మేళ్ళచెరువు , ప్రభాతవార్త :** మండలకేంద్రమైన మేళ్ళచెరువులో, వివిధ గ్రామాలలో శుక్రవారం జరిగిన ముఖ్యనాయకుల, కార్యకర్తల సమావేశంలో పార్లమెంట్ సభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 70స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవడం ఖాయమని అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో తాను 50వేల మెజార్టీతో గెలుస్తానని, కోదాడ నియోజకవర్గంలో తన సతీమణి నలమాద పద్మావతి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 50వేల మెజార్టీతో గెలుపు ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని తీవ్రస్థాయిలో విమర్శించి దుయ్యబట్టారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలంతా ఐకమత్యంతో పని చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశాలలో ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, శెట్టి రామచంద్రరావు, కాకునూరు భాస్కర్‌రెడ్డి, ముడెం శ్రీనివాసరెడ్డి, ఇరిగెల రామకృష్ణారెడ్డి, పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## యూరియా కృత్రిమ కొరత సృష్టిస్తే
# కఠిన చర్యలు తప్పవు

**మిర్యాలగూడ వ్యవసాయాధికారిణి స్టేఫీగ్రాఫ్**




**మిర్యాలగూడ రూరల్, సెప్టెంబర్ 1 ప్రభాతవార్త :** ప్రస్తుత వానాకాలం సీజన్లో బోర్లు, బావులు, చిన్న నీటి వనరుల కింద సాగు చేసిన వరి పంటలకు అవసరమైన యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని మిర్యాలగూడ వ్యవసాయాధికారిణి స్టేఫీగ్రాఫ్ అన్నారు. శుక్రవారం 'వార్త' జిల్లా ఎడిషనల్‌లో ప్రచురితమైన 'యూరియా ధరలకు రెక్కలొచ్చాయి అనే కథనంపై స్పందించిన వ్యవసాయాధికారులు పట్టణంలోని అన్ని ఎరువుల దకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ రిటైల్, హోల్‌సెల్ డీలర్లు విధిగా ప్రభుత్వ మార్గదర్శకాలని పాటించాలని, రేట్ల పట్టిక, సరుకుల వివరాలతో కూడిన నిలువల పట్టికలను, లైసెన్స్, దిగుమతి విక్రయాలపై సరైన రికార్డులు నిర్వహించాలన్నారు. యూరియా ప్రస్తుత సీజన్లో డిమాండ్ కనుగుణంగా సప్లయ్ లేదని, అదే కారణంతో కొందరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల వద్ద ప్రభుత్వం నిర్థేశించిన ధరలకు కొనుగోలు చేసి ప్రైవేట్‌గా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తప్పవన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో అయా నీటి వనరుల కింద సాగు చేసిన వరి పంటకవసరమన యూరియా సరిపడ లేనప్పటికీ రైతులు అందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రస్తుత సీజన్‌లో గతం కంటే యూరియాను తక్కువగా వినియోగించుకోవాలని, దీంతో పంటలను తెగుళ్ల భారి నుండి కాపాడుకోవచ్చన్నారు. సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని కోరారు.